# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను



ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 02 అక్టోబర్ 2024

Digital Edition


## ఏపీలో కానిస్టేబుల్ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్



ప్రజా గొంతుక డెస్క్

ఆంధ్రప్రదేశ్లోని నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. త్వరలోనే కానిస్టేబుల్ నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని హోంశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఇవాళ (మంగళవారం) ప్రకటించారు. వెబ్సైట్లో పూర్తి వివరాలు తెలుసుకోవాలని అభ్యర్థులకు ఆమె సూచించారు.ఆంధ్రప్రదేశ్లోని నిరుద్యోగులకు కూటమిప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. త్వరలోనే కానిస్టేబుల్ నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని హోంశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఇవాళ (మంగళవారం) ప్రకటించారు. వెబ్సైట్లో పూర్తి వివరాలు తెలుసుకోవాలని అభ్యర్థులకు ఆమె సూచించారు. రకరకాల కారణాలతో నిలిచిన ఎంపిక ప్రక్రియకు కూటమి ప్రభుత్వ చొరవతో మోక్షం లభించనుందని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో అర్థాంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను సత్వరమే చేపట్టడంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందని చెప్పారు.6,100 పోస్టుల భర్తీకి సంబంధించిన శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలను 5 నెలల్లోగా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టంగా ప్రకటించారు. 2022లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4,59, 182 మంది హాజరుకాగా అందులో 95,209 మంది తదుపరి దశకు ఎంపికయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పలు ఇతర కారణాలతో పరీక్షలు వాయిదాపడ్డాయి. పోలీస్ డిపార్ట్మెంట్ లో కానిస్టేబుల్ (సివిల్)-3580, కానిస్టేబుల్ ( ఏపీ ఎస్పీ) -2520 పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రక్రియ వాయిదా పడింది.కాగా ప్రిలిమినరీ రాత పరీక్షకు మొత్తం 3,622 మంది హోంగార్డులు హాజరవగా వారిలో 382 మంది మాత్రమే అర్హత సాధించారు. అర్హత సాధించినవారిలో 100 మంది హోంగార్డులు హైకోర్టులో 14 రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. హోంగార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించాలని, తద్వారా హోంగార్డుల కోటాలో ప్రత్యేక మెరిట్ జాబితాను ప్రకటించాలని కోర్టును కోరారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలో కుర్చీల కొట్లాట




ప్రజా గొంతుక డెస్క్

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలో కుర్చీల కొట్లాట జరుగుతుందని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. మీ కుర్చీల కొట్లలో మమ్ములను ఎందుకు లాగుతారన్నారు. బీజేపీలో ఈటలను అయినా ఇంకెవ్వరినైనా అధ్యక్షునిగా పెట్టుకోండి నాకెందుకని, నన్ను విమర్శ చేస్తే పడను.. నేను ఎక్కడ ఉంటే అక్కడ మంత్రిని అవుతా అని ఆయన వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో నేను ఉన్నాను%ోా% మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు పెట్టారు అనేది నాకు తెలుసు అని, మూసీ ప్రక్షాళన చేయడానికి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మూసీ రివర్ ఫ్రంట్ పెట్టారు కదా? మూసీ ప్రక్షాళన చెయ్యకుండా%ోా%మూసి అభివృద్ధి ఎలా చేస్తా అనుకున్నారు? కూల్చి ఉంటే ఒకలా? కుర్చీ పోతే మరోలా మాటలు మారవద్దని ఆయన అన్నారు. మా ప్రభుత్వం మూసీ ప్రక్షాళన ఇంకా %ణా=% నేను చూడలేదని, దశలవారీగా మూసీ అభివృద్ధి జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు.

## 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాము

ప్రజా గొంతుక డెస్క్



కర్నూలు జిల్లా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. డిసెంబర్లో డీఎస్సీ పరీక్షలు అవగానే ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. విశాఖలో లూలు గ్రూప్ వచ్చింది.. బాగా ఉద్యోగాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే.. మాజీ సీఎం జగన్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 1995లో చంద్రబాబును చూపించాలనుకుంటున్నా.. మొన్నటి వరకు సీఎంగా ఉన్న వ్యక్తి జలజలా మొత్తం పీల్చేశారని ఆరోపించారు. తన జీవితంలో ఎందరినో చూసానని.. ఇలాంటి వ్యక్తిని చూడలేదని దుయ్యబట్టారు.సీఎంగా ఉన్న వ్యక్తి జలజలా మొత్తం పీల్చేశారని ఆరోపించారు. తన జీవితంలో ఎందరినో చూసానని.. ఇలాంటి వ్యక్తిని చూడలేదని దుయ్యబట్టారు.ఆ మాజీ సీఎం ఎస్కో బార్.. కొలంబియాలో స్మగ్లర్ లాంటి వాడని సీఎం చంద్రబాబు విమర్శలు గుప్పించారు. 93 శాతం ఎమ్మెల్యే అభ్యర్థులను, 21 మంది ఎంపీలను గెలిపించారు.. అదే తమకు సంజీవని అన్నారు. 21 మందిని గెలిపించకుండా ఉంటే చాలా ఇబ్బంది పడాల్సి వచ్చేదని తెలిపారు. రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చే వరకు తాను అండగా ఉంటానని చెప్పారు. అలాగే.. అన్ని చెరువులకు హంద్రీ నీవా నీరు ఇవ్వాలని ఆలోచించాను.. వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులు పూర్తి చేయాలనుకున్నాం.. వైసీపీ ప్రభుత్వం ఒక్క తట్ట మట్టి వేయలేదని ఆరోపించారు. అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని ముఖ్యమంత్రి తెలిపారు.

## కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుంది..

### ఆరోపణలు చేసిన మైనంపల్లి హనుమంతరావు

ప్రజా గొంతుక డెస్క్



గ్రేటర్ హైదరాబాద్లో మూసి పక్కన ఉన్న పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు హామీ ఇచ్చారు. ముకేష్ అంబానీ తలుచుకుంటే మధ్యతరగతి వారు తీసుకున్న లోన్లు మాఫీ చేయొచ్చని అన్నారు.కేసీఆర్ కుటుంబం తెలంగాణనుదోచుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు సంచలన ఆరోపణలు చేశారు. స్టాండర్డ్ మీడియాను మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లు భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆర్.అండ్.ఆర్ కాలనీలోని మల్లన్న సాగర్ ముంపు బాధితులను మైనంపల్లి హనుమంతరావు, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఇవాళ(మంగళవారం) పరామర్శించారు.సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్లో మూసి పక్కన ఉన్న పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ముకేష్ అంబానీ తలుచుకుంటే మధ్యతరగతి వారు తీసుకున్న లోన్లు మాఫీ చేయొచ్చని అన్నారు.

## ఎవరిని వదలను..

ప్రజా గొంతుక డెస్క్



అధికారిక కార్యక్రమంలో భాగంగా ఒక తమ్ముడిగా మంత్రి సురేఖకు కండువా కప్పానని, దాన్ని బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు బీఆర్ఎస్ నేతలను కంట్రోల్ చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు.తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండాసురేఖ తనపై తప్పుడు పోస్టులు పెట్టింది బీఆర్ఎస్ నేతలేనని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. అధికారిక కార్యక్రమంలో భాగంగా ఒక తమ్ముడిగా మంత్రి సురేఖకు కండువా కప్పానని, దాన్ని బీఆర్ఎస్ నేతలు తప్పుగా ప్రచారం చేశారని రఘునందన్ మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు తమ పార్టీ నేతలను కంట్రోల్ చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై కేసులు పెట్టి కోర్టుకు ఈడుస్తానని హెచ్చరించారు. హైదరాబాద్ భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ రఘునందర్ రావు మాట్లాడారు.సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..”తల్లి, అక్క, చెల్లి మధ్య ఉండే సంబంధంపైనా బీఆర్ఎస్ సోషల్ మీడియా సంస్కారహీనంగా పోస్టులు పెట్టింది. ఒక తమ్ముడిగా మంత్రి సురేఖను అడిగి మరీ నూలు పోగు దండ వేశా. అలాంటి దండను ప్రధాని మోదీ వచ్చినప్పుడూ వేశా. దీనిపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసింది. అక్కకు జరిగిన అవమానానికి తమ్ముడిగా తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నా. దీనిపై పోస్టులు పెట్టిన వారిని ఒక లాయర్ కోర్టుకు ఈడుస్తా. పోస్టు పెట్టిన అకౌంట్ డీపీలో హరీశ్ రావు, కేసీఆర్ ఫొటో ఉంది. ఆ పార్టీ నేతలకు సోషల్ మీడియా మీద నియంత్రణ లేదా?. తప్పుడు ప్రచారం చేసిన వాళ్లు మీ వాళ్లు అయితే తీసుకొచ్చి పోలీసులకి అప్పగించండి. మీకు సంబంధం లేని, మీరు జీతం ఇవ్వని వ్యక్తులు అయితే ఫిర్యాదు చేయండి.

## వాడ వాడలా గాంధీ జయంతి జరుపుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:: అక్టోబర్ 01 షేక్ షాకీర్:: మిర్యాలగూడ ::నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,, ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ మాట్లాడుతూ అహింస సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వ్యక్తి అని,మరియు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని భారత దేశ ప్రజలకు స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన వ్యక్తి, అని తెలియజేశారు,, సత్యాగ్రహం నినాదం ద్వారా హక్కులు సాధించిన వ్యక్తి,ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాస రాజు జయరాజు,బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్,బీసీ సంఘం నాయకులు కేపి రాజు యాదవ్, ఉపాధ్యాయులు భీమ్లా నాయక్,నూరి ,అలివేలు సునీత,కళ్యాణి జబీన్ నందిని,శోభ సైదమ్మ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు మంగళవారం రోజున హైదారాబాద్ లోని మంత్రి నివాసంలో కలిసి పరామర్శించారు. మంత్రి తండ్రి పురుషోత్తం రెడ్డి మృతికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన చిత్ర పటానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్ నాయక్ ను సన్మానించిన

బీసీ సంఘం నాయకులు ఏచేగొండి మురళి యాదమ్ఁకెపి రాజు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:
అక్టోబర్01:మిర్యాలగూడ :నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పనిచేయుచున్న కొర్ర కృష్ణకాంత్ నాయక్ గణిత ఉపాధ్యాయులు గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు విధులు నిర్వహిస్తున్నారు ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన సందర్భంగా వారి పాఠశాలకు వెళ్లి బీసీ సంఘం నాయకులు చేగొండి మురళి యాదవ్,కెపిరాజు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. విద్యార్థులకు మెరుగైన విద్యను పేద పిల్లలకు అందిస్తున్న సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్,ముంతాజ్,తావుర్య,సంతోష్, అనితజ్యోతి,ధనలక్ష్మి,అశ్విని,స్పందన,కరుణాకర్, వెంకట్రాం రెడ్డి, బేబీ రాణి, కాంతయ్య,పద్మావతిఅప్పమాంబ వినోద,రేణుక, సుప్రజ,సీమా, నస్రిన్,ధనమ్మ విజయలక్ష్మి పేరయ్య, తదితరులు పాల్గొన్నారు

## వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వయోవృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఇతర సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని వయో వృద్ధులను గుర్తించి వారికి ఐడి కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ ఉండాలని కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం వయో వృద్ధులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పి.జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించడం గొప్ప సాంప్రదాయమని తెలిపారు.తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్దపండుగ బతుకమ్మ అన్నారు.బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో గౌరమ్మను పేర్చి బతుకమ్మలను అందంగా అలంకరించారు.అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, ఉయ్యాల నర్సయ్య, నాగేశ్వరరావు, మల్సూర్, వెంకట్, మల్లారెడ్డి, లింగయ్య,సంతోషి,రవళి,శైలజ,డార్కస్, అధ్యాపకులు, సిబ్బంది లింగయ్య, నాగరాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇ-పాస్ వెబ్ సైట్ ప్రక్రియలో మార్పులు...

2024-25 విద్యా సంవత్సరమునకు గాను పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన ఎ.స్సి విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనముల నమోదుకు సంబంధించి నూతన విధి విధానాలు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇ-పాస్ వెబ్ సైట్ నందు మార్పు చేయడం జరిగిందని షెడ్యూల్డు కులాల అభి అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఎం.నాగైలేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.దీని ప్రకారం ప్రతి అర్హుడైన విద్యార్థి యొక్క పేరు యస్.యస్.సి మెమోలొ ఉన్న విధంగానే ఆధార్ నందు ఉండలన్నారు.విద్యార్థి యొక్క ఆదాయ పరిమితి రూ.2,లక్షలు నుండి రూ. 2 లక్షల 50 వేల వరకు పెంచడం జరిగిందన్నారు.

**ఇ-పాస్ వెబ్ సైట్ లోనమోదు ప్రక్రియ**

మొదటి స్టెప్:మొదటగా విద్యార్థి ఇంటర్నెట్ సెంటర్ నందు యస్.యస్.సి వివరాలు మరియు ఆధార్ కార్డ్ వివరాలతో సరిపోలిన తర్వాత మాత్రమే తాత్కాలిక 12 అంకెల ఇ-పాస్ ఐ.డి ఇవ్వబడుతుందన్నారు.ఒకవేళ విద్యార్థి యొక్క యస్.యస్.సి మెమోలో పొందు పరిచిన వివరాలు ఆధార్ వివరాలతో సరిపోనియెడల దగ్గరిలోని మీసేవ కేంద్రంలో ఆధార్ వివరాలు సరిచేసుకొవాలని సూచించారు.రెండవ స్టెప్:తదుపరి అట్టి ఇ-పాస్ ఐ.డి నెంబర్ తో దగ్గరిలోని మీసేవ కేంద్రం వద్ద బయో మెట్రిక్ వేయవలసి ఉంటుందన్నారు.మూడవ స్టెప్: బయో మెట్రిక్ అనంతరం విద్యార్థి దగ్గరిలోని ఇంటర్నెట్ సెంటర్ ను సంప్రదించి పూర్తి స్థాయి నమోదు ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత ధృవ పత్రాలు జతపరచి సంబంధిత కళాశాలలో సమర్పించాలన్నారు.ఇట్టి విషయమై ప్రభుత్వ, ప్రైవేట్,ఎయిడెడ్ కళాశాల ప్రధానాచార్యులు వారి కళాశాలలోని విద్యార్థినీ,విదార్థులకు ఈ నమోదు ప్రక్రియ పైన అవగహాన కల్పించాలని షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఎం.నాగైలేశ్వర్ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మంగజగన్ఏకగ్రీవంగా ఎన్నిక

వలిగొండ అక్టోబర్-01. ప్రజా గొంతుక ప్రతినిధి




భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర సంఘము ఆధ్వర్యంలో జిల్లా మహా సభ ను మంగళవారం భువనగిరి ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నీ వేశారు. ఈ కమిటీ లో మన వలిగొండ మండలవాసి సుంకిశాల గ్రామానికి చెందిన రైతు మంగ జగన్ జిల్లా కార్యవర్గ సభ్యులు గా ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాడుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు లక్షల రైతు రుణమాఫీని ఏ విధమైన నిబంధన లేకుండా అప్పటికప్పుడు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.రైతులకు,కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు ఇవ్వాలని,రైతు కూలీలకు ఆడవారికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, రైతు పండించిన అన్ని పంటలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని,ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.నాపై నమ్మకంతో జిల్లా కమిటీ లో స్థానం కల్పించిన ప్రతి ఒక్క నాయకునికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఆయన అన్నారు.

## యలమంచిలి సీతారామయ్య ట్రస్ట్ సహకారంతో తాలిపేరు కెనాల్ పూడికతీత

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం



: యలమంచిలి సీతారామయ్య ట్రస్ట్ సహకారంతో, రైతు సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల పరిధిలోని అంజిపాక గ్రామం వద్ద తాలిపేరు ప్రధాన కాలువ నుంచి ఆర్డి 18 వైపు వచ్చే కాలువ పూడికతీత పనులు చేపట్టారు. ఈ కాలువలో పిచ్చి మొక్కలు పెరిగి మట్టితో నిండి పూడుకుపోవడంతో కాలువ కింద సాగు చేస్తున్న పొలాలకి నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న ట్రస్టు నిర్వాహకులు, రైతు సంఘం సభ్యులు... యలమంచిలి శ్రీను బాబు స్పందించి జెసిబి ని ఏర్పాటు చేసి పూడిక తీయించారు. ఈ పనులను పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతు ఈ మండలంలో ప్రజల కోసం నిరంతరం పనిచేసిన యలమంచి సీతారామయ్య స్ఫూర్తితో ట్రస్ట్ ఏర్పాటుచేసి దాని కన్వీనర్ గా యలమంచి శ్రీనుబాబు ప్రజలకు ఏ సమస్య వచ్చినా స్పందించటం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా తాలిపేరు కెనాల్ కింద వ్యవసాయం చేస్తున్న రైతాంగం నష్టపోకుండా ఎండాకాలంలోనే తాలిపేరుకు సంబంధించిన మరమ్మతు పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ, రైతు సంఘం సీనియర్ నాయకులు తెల్లం ధర్మయ్య, కోరే రాము, వెంకటేశ్వరరావు , చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

# గర్భం దాల్చినప్పటి నుంచి పిల్లల ఎదుగుదల వరకు ఎంసిహెచ్ ద్వారా సంపూర్ణ వైద్య సేవలు.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల పై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**







మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల పై పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం 203 ప్రసవాలు నిర్వహించామని, అంతే కాకుండా ఆర్థోపెడిక్ సంబంధించి 39 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 130 ప్రసవాలు జరిగేవని, ఆగస్టు నెల 198 ప్రసవాలు జరగగా , సెప్టెంబర్ మాసంలో 203 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషిచేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్,ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలోని గర్భిణీలను ట్రాక్ చేస్తూ వారికి ఆశా, ఏఎన్ఎం లను ఆటా చేసి 102 వాహనాలు సన్నద్ధం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచుతున్నామని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కానింగ్, ఇతర పరీక్షలు చేస్తున్నామని అన్నారు. ఓపి అధికంగా వస్తున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. గైనికల్ సేవలే కాకుండా మిగిలిన విభాగాలను సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్థోపెడిక్ లో తీసుకున్న చర్యల కారణంగా సెప్టెంబర్ నెలలో 39 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. డెంటల్ సర్జరీలు జరుగుతున్నాయని చెప్పారుత్వరలో కంటి ఆపరేషన్స్ నిర్వహించ గలమని తెలిపారు.జిల్లా ఆస్పత్రిలో నూతనంగా 8 మంది వైద్యులు జాయిన్ కావడం జరిగిందని, ప్రతి విభాగంలో అవసరమైన మేర వైద్యులు అందుబాటులో ఉన్నారని అన్నారు.ప్రైవేటు ఆసుపత్రి లో జరిగిన డెలివరీ లకు కూడా ఫొటొథెరపి యూనిట్ ద్వారా చికిత్స చేస్తున్నామని ,ఇది మన పని తీరుకు నిదర్శనం అని అన్నారు.ప్రభుత్వ హాస్పిటల్ లో ఏమైనా ప్రాబ్లం ఉంటే సూపరింటెండెంట్ నీ సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు .ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే ఆర్థిక స్థోమత ఉన్న పేషంట్స్ పాయింగ్ రూమ్స్ మరియు ఏ సి రూమ్స్ తీసుకోవచ్చని తెలిపారు.జిల్లా హాస్పిటల్ లో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ద్వారా పుట్టిన పిల్లల్లో ఏదైనా లోపాలు ఉంటే వాటి చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు ప్రైవేటు లో 3000 రూపాయల విలువ గల టిఫ్ఫా స్కాన్ సేవలు అందిస్తున్నామని చెప్పారు.పైన తెలిపిన సౌకర్యాలను అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ,డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్ ,ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్,ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహాన్ని ఆకస్మికంగా

## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

రంగంపల్లి లో ఉన్న బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజనం నాణ్యత మొదలగు వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా, పారిశుధ్యం బాగా ఉందా, స్టడి అవర్స్ జరుగుతున్నాయా వంటి అంశాలను ఆరా తీసిన కలెక్టర్ వసతి గృహం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలలో పని చేయుట కొరకు ఉపాధి అవకాశం

జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రజని కిరణ్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల.



తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టి.ఓ.ఎం.సి.ఓ.ఎం.), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ ద్వారా నైపుణ్యం కలిగిన, సెమీ స్కిల్డ్ కార్మికులకు విదేశీలలో ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రజని కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. టి.ఓ.ఎం.సి.ఓ.ఎం. గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జపాన్, పోలాండ్, రొమేనియా, యు.కె. యు.ఎ. ఈ., సౌది వంటి వివిధ దేశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ నమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందని, యు.ఎ.ఈ.లో బైక్ రైడర్స్ (డెలివరీ బాయ్స్ కు అధిక డిమాండ్ ఉందని, అభ్యర్థులు ప్రభుత్వంచే జారీ చేయబడి కనీసం 3 సం?లు పూర్తి అయిన ద్విచక్ర వాహన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి 21-40 సం?ల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించిన రెస్యూమ్ను %శీఎశీఎ.తీవంబఎవఏస్త్రఘిఅశ్రీ.ఎశీఎ% ఈ-మెయిల్ చేయాలని, ఇతర వివరాల కొరకు ఆన్లైన్లో %ష్ష్.శీఎశీవ్.వశ్రీఖఅస్త్రుఖి.స్త్రశీజ.అఅ% వెబ్సైట్లో సంప్రదించవచ్చని, 9440051285, 9440048500, 9701040062, 9440051452 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# 319 కేజీల గంజాయి పట్టివేత..

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కీలక నిందితులు మునవర్ అలీ, దాత్తు పంచాల అరెస్టు.ఆంధ్రా, ఒరిస్సా బార్డర్ నుంచి పెద్ద మొత్తంలో హైదరాబాద్ కు తరలిస్తున్న 319 కేజీల గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకునారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ. కోటీ విలువ చేసే గంజాయి వాహనాలను, పది మంది నిందితులను,రెండు కార్లను, మూడు బైకులను,తొమ్మిది సెల్ ఫోన్లను, పది మంది నిందితులను పట్టుకున్నామని తెలిపారు.మొన్నటి వరకు తండ్రి సదాయ్య గంజాయి అక్రమ రవాణ కు పాల్పడుతూ జైలుపాల్కైతే.నేడు భార్య అపర్ణ కుమారుడు నేరళ్ల అఖిల్ గంజాయి అక్రమ రవాణ చేస్తు ఎక్సైజ్ పోలీసులకు పట్టు బడ్డారు.వీరికి మూడు రాష్ట్రాల్లో ఎన్ని కేసులు పెట్టినా.. గంజాయి అక్రమ రవాణ మార్గంలో ప్రయాణం చేస్తు నేరాలకు పాల్పడుతూ దర్జాగా తిరుగుతున్న మునవర్ అలీని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు.కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకొని పది మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేరుళ్ల అపర్ణ,కుమారుడు నేరేళ్ల అఖిల్ అంధ్రా ఒరిస్సా సరిహద్దు నుంచి కారులో 100 కిలలో గంజాయిని తరలిస్తూ తల్లికొడుకులు పట్టుబడడం ఒకంత విస్మయానికి గురి చేస్తుంది. నేరేళ్ల అపర్ణ భర్త నేరేళ్ల సదాయ్య కూడ గంజాయి వ్యాపారం చేస్తూ పలుమార్లు పోలీసులకు చిక్కి జైలు పాలయ్యాడు.వివరాల్లోకి వెళితే.మునవర్ అలీ అనే వ్యక్తి మరి కొంత మందితో 319 కిలోల గంజాయిని తరలిస్తున్న క్రమంలో గంజాయిని తీసుకవస్తున్న వారంత పట్టుబడ్డారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుంది

కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట: కుట్టు మిషన్ శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని,లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి,పాస్ట్ ప్రెసిడెంట్ బీరవోలు హైమావతి అన్నారు. కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యానగర్ గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ నందు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు.కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట స్ఫూర్తి, ఆధ్వర్యంలో మొత్తం మూడు విడుతలుగా నిర్వహించిన ఈ శిక్షణలో 120మంది మహిళలు శిక్షణ పొందారన్నారు. ఈ శిక్షణకు మహిళలు ఒక్కొక్కరూ రూ 300 చెల్లించాల్సి ఉండేదని కానీ ఆ భారం వారిపై పడకుండా శిక్షకురాలుకి పదివేల వేతనం తన సొంత ఖర్చులతో ఇచ్చినట్లు తెలిపారు. ఈ కుట్టు శిక్షణలో మహిళలు రాణించేందుకు దోహదపడుతుందని మహిళలు ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో, స్వయం సమృద్ధి' సాధిస్తారన్నారు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట స్ఫూర్తి సెక్రటరీ సుమలత, ట్రెజరర్ డాకా విజయలక్ష్మి, మందడి రమాదేవి, కేతిరెడ్డి పద్మ, కొప్పు సందీప్, ముదులగర్ కళ్యాణ్, ఎండి, ఇస్మాయిల్, అనిల్, కుట్టు మిషన్ శిక్షకురాలు రేణుక తదితరులు ఉన్నారు.

# మొగరాలగుప్ప పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ
పాఠశాల హెచ్ఎం స్వరూప భవాని
ప్రజా గొంతుక అక్టోబర్ 1 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి





ములకలపల్లి మండల పరిధిలో మోగరాలగుప్ప పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

పాఠశాల హెచ్ఎం కే స్వరూప భవాని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చి అనుసరిస్తున్న సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలబడుతుందని తీరక పువ్వులతో బతుకమ్మ సజ్జలతో ఎంతో కన్నుల పండుగగా జరుపుకుంటున్న బతుకమ్మ సంబరాలను బుధవారం నాడు ములకలపల్లి మండల పరిధిలోని మోగరాలగుప్ప పాఠశాలలో ముందస్తు వేడుకలు నిర్వహించినట్టు ఆ పాఠశాల హెచ్ఎం స్వరూప భవాని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.తీరొక్క పువ్వులను తీసుకువచ్చి చూడ చక్కని అందంగా పేర్చి బతుకమ్మను స్మరిస్తూ చిన్నారులు చేసిన పాటలు నృత్య రూపకాలు పలువురిని ఆకట్టుకున్నాయి.విద్యార్థులు విచిత్ర వేషధారణతో హాజరై బతుకమ్మ సంబరాలు విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.పేదల బతుకులు మార్చే ప్రశ్నించే తత్వంగా ఎదిగిన బతుకమ్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం పండుగ వాతావరణం పాఠశాలలో కల్పించడం బతుకమ్మ సంబరానికి వన్నెతెచ్చిందన్నారు.పి ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధీర్ అంగన్వాడి టీచర్లు రమాదేవి వసంత ఆయా రాజమ్మ దేవి గ్రామస్తులు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ఆల్ఫా బెట్జ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**




జిల్లా కేంద్రంలోని అంజనాపూరి కాలనీ మెయిన్ రోడ్డులో గల ఆల్ఫా బెట్జ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో చిన్నారులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.చిన్నారులు, టీచర్లు కలిసి చేసిన కోలాటాలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఖమ్మంపాటి బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ సంబరాలు అని అన్నారు. బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని కొనియాడారు.తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.తెలంగాణ ఆడపడుచులు అందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు.విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సంధ్య, ఇంచార్జ్ మాధవి అయోషా, టీచర్లు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన సిపిఐ మావోయిస్ట్ పార్టీ సభ్యుడు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండలం, అడవిరామారం గ్రామానికి చెందిన నిషేధిత మావోయిస్ట్ పార్టీకి పనిచేస్తున్న ఏటూరునాగారం - మహదేవపూర్ ఏరియా కమిటీ దళసభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగింది.లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యుడుమడకం ఇదుమయ్య. మహేష్. తండ్రి ఉంగయ్య, 22 ,అడవిరామారం గ్రామం, ఆళ్లపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కరిగుండెం గ్రామం, చింతగుప్ప పిఎస్, సుకుమా జిల్లా, ఛత్తీస్గడ్ రాష్ట్రం.మడకం ఇదుమయ్య మహేష్ 15 సంవత్సరాల క్రితం కరిగుండెం గ్రామం, ఛత్తీస్గడ్ రాష్ట్రం నుండి అడవి రామారం గ్రామం, ఆళ్లపల్లి మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వలస రావడం జరిగినది. ఇతను 3 వ తరగతి వరకు అడవిరామారం నందు చదువుకున్నాడు. చాలా సంవత్సరాలు వ్యవసాయ కూలీగా పనిచేసిన అనంతరం తనకు సోదరుడయిన పునేం ఇదుమయ్య. అడవిరామారం అనే వ్యక్తితో కలిసి టీఎస్ సీఎం దామోదర్ సమక్షంలో నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీలో సభ్యుడిగా చేరి మావోయిస్ట్ పార్టీ భద్రతా బలగాలపై చేసిన వివిధ దాడుల్లో పాల్గొన్నాడు. నిషేధిత సీపీఐ మావోయిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడైన కంకణాల రాజిరెడ్డి.వెంకన్నకు గార్డ్ గా కూడా ఇతను పనిచేసినాడు.ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీకి ఎవరూ సహకరించవద్దని,మావోయిస్ట్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని, తమ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆదివాసీ గ్రామాల ప్రజలను కోరుచున్నాము.

# నూతన మండల విద్యాధికారికి ఘన సన్మానం

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



ఇల్లంతకుంట మండల కేంద్రానికి నూతనంగా వచ్చినటువంటి మండల విద్యాధికారి రాములు నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోడిశాల పరమేష్ , గంగారపు మహేష్ ,సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందస్తు బతుకమ్మ వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది. కళాశాల విద్యార్థినిలు, అధ్యాపకురాలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆటపాటలతో ఆడారు.సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఓదేలు కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్ర%శీ%, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎల్ రవీందర్, డాక్టర్ ఈ రవి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ డాక్టర్ శ్యామల, స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, ఉమా కిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, మమత, రవి ప్రకాష్, శ్రీనివాస్, అరుణ్ కుమార్, సాయి,విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడి కుటుంబానికి పరామర్శ.........

**ప్రజా గొంతుక న్యూస్**



జనగామ జిల్లా నర్మెట్ట మండలం కన్నబోయిన గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నబోయిన బాల నరసయ్య అనారోగ్యంతో మరణించగా. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధిత గృహానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి ఈ సందర్భంగాకిరణ్ కుమార్ 5,000 రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని హామీఇచ్చారు...
ఈ కార్యక్రమంలో నర్మెట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ జయరాం నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు పరుశురాం యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజ్ కుమార్ నాయక్,వెల్దండ మాజీ ఎంపీటీసీ భూపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుస్సా అంజయ్య, మచ్చు పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# మేమున్నాం టీం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలం లోని గొమ్ముగూడెం పంచాయతీ, గాంధీనగరం గ్రామానికి చెందిన కోడిరెక్కల శ్రీకాంత్ కులాంతర వివాహం చేసుకొని,ఆటో నడుపుకుంటూ జీవిస్తూన్న క్రమంలో ఓ పాప జన్మించింది. ఆరు నెలలు కూడా నిండకముందే ఆ పాపకు ఓ వింత రోగం సోకి, లివర్ పెరుగుతూ పొట్ట ఉబ్బిపోతుంది.భద్రాచలం వరంగల్ - హైదరాబాద్ ఆస్పత్రులన్నీ తిప్పి తన దగ్గర ఉన్న సొమ్ము మొత్తం ఖర్చు చేసి - అప్పుల్లో కూరుకున్న పరిస్థితి.ప్రస్తుతం హైదరాబాద్ లోని నీలోఫర్ ఆస్పత్రిలో ఉంచి ఆపరేషన్ కోసం ప్రయత్నిస్తున్నారు.ఈ ఆపత్కాలంలో ఆర్థిక సహాయం కోసం మీకోసం మేమున్నాం టీం ద్వారా ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన 15,000 /- పదిహేను వేల రూపాయలను చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం మీకోసం మేమున్నాం సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,ఇప్పటి వరకు 901 సేవా కార్యక్రమాలు పూర్తి చేసుకుని సుమారు 82 లక్షల రూపాయలను లబ్ధిదారులకు వితరణ చేయడం జరిగిందని, ఓ మారు మూల ప్రాంతంలో ప్రారంభించిన ఈచిన్న స్వచ్ఛంద సంస్థ ఇన్ని కార్యక్రమాలు చేపట్టిందంటే,ఇదంతా దాతల సహకారమేనని,అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, తోటమల్ల రమణమూర్తి, గూబ సురేష్, కోడిరెక్కల వెంకటేశ్వర్లు, గొట్టిపాటి శ్రీనివాసరావు, ముమ్మనేని అరవింద్, దొడ్డి సూరిబాబు, దశరథ రామ్మోహన్, బూహ్యవరపు ప్రతాప్, కొమరవరపు రవి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దాసరి నందం. జ్ఞాపకార్థంగా చీరల పంపిణీ

డాక్టర్ జ్యోతి వలిగొండ అక్టోబర్ 1
ప్రజా గొంతుక ప్రతినిధి




వలిగొండ మండలంలోని వర్కట్ పల్లి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న డాక్టర్ జ్యోతి తండ్రి దాసరి నందం. జ్ఞాపకార్థంగా. 4. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సూపర్ వైజారుసు.కి. ఏఎన్ఎం ల.కి. నర్సులకి. ఆశ కార్యకర్తలకు వలిగొండ వర్కట్పల్లి. వేములకొండ వెల్వర్తి గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వివిధ హొదాలో. పనిచేస్తున్న వైద్య సిబ్బందికి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది మహిళలకు దాసరి నందం. జ్ఞాపకార్థం బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్. జ్యోతి మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం మా నాన్నగారి జ్ఞాపకార్థం చీరలు. పంపిణీ చేస్తున్నానని అలాగే బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు

# చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ
పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చి అనుసరిస్తున్న సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలబడుతుందని అన్నారు.తీరొక్క పువ్వులతో బతుకమ్మ సజ్జలతో ఎంతో కన్నుల పండుగగా జరుపుకుంటున్న బతుకమ్మ సంబరాలను పాఠశాల విద్యార్థులు ముందస్తు వేడుకలను నిర్వహించినారని తెలిపారు.తీరొక్క పువ్వులను తీసుకువచ్చి చూడ చక్కని అందంగా పేర్చి బతుకమ్మను స్మరిస్తూ చిన్నారులు చేసిన పాటలు,నృత్య రూపకాలు పలువురిని ఆకట్టుకున్నాయని అన్నారు.విద్యార్థులు విచిత్ర వేషధారణతో హాజరై బతుకమ్మ సంబరాలు విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.పేదల బతుకులు మార్చే ప్రశ్నించే తత్వంగా ఎదిగిన బతుకమ్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం పండుగ వాతావరణం పాఠశాలలో కల్పించడం బతుకమ్మ సంబరానికి వన్నెతెచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ భారతమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు దస్తయ్య,శ్రీనివాస్,గ్రామస్తులు, విద్యార్థి,విద్యార్థినులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు**
**పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి)**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు అక్టోబర్ 01 నుండి నవంబర్ 01 వరకు కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు...రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు అక్టోబర్ 01 నుండి నవంబర్ 01 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత బి ఎం ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (ట్రామ్కామ్) తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల శాఖ క్రింద ఒక రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ ఇది తెలంగాణా నుండి అర్హత కలిగిన నైపుణ్యం కలిగిన మరియు సెమీస్కిల్ కార్మికులకు విదేశీ ప్లేస్మెంట్లు సులభతరం చేయడానికి ఒక నిర్దిష్ట ఆదేశంతో ఉంది.ఈ ఆదేశం ప్రకారం టుమాకామ్ గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా కెనడా జర్మనీ, హంగేరి జపాన్, పోలాండ్ రోమేనియా యూఏఈ సౌదీ మరియు యు ఎక్స్ వంటి వివిధ దేశాలలో వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ నమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది.యూఏఈ (దుబాయ్) లో బైక్ రైడర్స్ (డెలివరీ బాయ్స్) జాబ్ రోల్ కి అధిక డిమాండ్ ఉంది దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు తప్పనిసరిగా ఇండియన్ టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ మరియు 21-40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి.ఈ ఉద్యోగాలు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో వస్తాయి మరియు సురక్షితమైన మరియుచట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలోటుమాకామ్ అభ్యర్థులకు సహాయం చేస్తుంది.ఈ నేపథ్యంలో, ఆసక్తిగల మరియు అర్హత గల అభ్యర్థులు తమ అప్డేట్ చేసిన రెజ్యూమ్ %శీఎఌశీఎ.తీవంబఎవఎస్త్రఖఱశ్రీ.ఌశీఎ% మెయిల్ కి పంపగలరుమరిన్ని వివరాల కోసం దయచేసి %ష్ష్ష్.శీఎఌశీవ్.వశ్రీఖఅస్త్రఖఱఖ స్త్రశీజ.ఱఅ%ని సందర్శించండి లేదా. టుమాకామ్ 9440051285/9440048500/9701040062/9440051452 ని సంప్రదించాలని ఉపాధి కల్పనాధికారి వై తిరుపతిరావు. ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎంఈఓ ను సన్మానించిన ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం

ప్రజా గొంతుక న్యూస్
మహమ్మదాబాద్ అక్టోబర్ 1



మహమ్మదాబాద్ మండలంకు నూతనంగా నియమించ బడ్డ ఎంఈఓ రాజునాయక్ ను మంగళవారం మహమ్మదాబాద్ మండల ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు అంజిరెడ్డి ఏ.టీ. ఆర్. హై స్కూల్,మోనచంద్ ఏంజెల్ వాలి స్కూల్,శ్రీనివాస్ గ్లోబల్ పంచశిలస్కూల్,రాజేంద్రరెడ్డి అక్షర స్కూల్,వెంకటేష్ పల్లవిస్కూల్,రాఘవేందర్ చైతన్య స్కూల్ ,దేవేందర్ న్యూ బ్రిలియంట్ స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా, ఎం ఈ ఓ మాట్లాడుతూ అందరూ క్రమ శిక్షణతో పాఠశాలలను నడిపి విద్యాఅభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.

# గుర్రం మల్లేష్ కి భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డు ప్రధానం

**ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి**
**ఆత్మకూర్ (ఎం)**




ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు , ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ గ్రహీత గుర్రం మల్లేష్ కి హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్ బొగ్గుల కుంట లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆసియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ , స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ , పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో , స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ లయన్ ఆకుల రమేష్ చేతుల మీదుగా భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ ని అందుకున్నారు . అవార్డు కు సంబంధించిన సర్టిఫికెట్ మరియు మెడల్ ని అందజేశారు . ఈ సందర్భంగా గుర్రం మల్లేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ ఇంకో వైపు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ లో జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అండదండలతో జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నాని అన్నారు . ఈ అవార్డ్ రావడంతో నాకు ఇంకా ఎక్కువ బాధ్యత పెరిగిందని అన్నారు . నేను చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి నాకు అవార్డును అందించిన డాక్టర్ ఆకుల రమేష్ కి ధన్యవాదములు తెలిపారు. అవార్డ్ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు .

# రాహుల్ విద్యాలయంలో అంబరాన్నంటిన ముందస్తు బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రం లోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం లో మంగళ వారం బతుకమ్మ సంబరాలను ముందస్తుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను తయారు చేసి చక్కటి పాటలకు నృత్యాలను ప్రదర్శించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని పాఠశాల వ్యవస్థాపకులు డా. డిఎన్. కుమార్,డా.ప్రతిభ, ఎడ్యుకేషనల్ డైరెక్టర్ టివిపిసి శాస్త్రి, ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# డీఎస్సీ ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యం మురళీకృష్ణ

నా చిన్ననాటి బాల్యమిత్రుడికి ప్రభుత్వ ఉద్యోగం రావడం అభినందనీయం
స్వామి అన్న ట్రస్టు చైర్మన్ కుమ్మరి స్వామి



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్వామి అన్న ట్రస్టు చైర్మన్ కుమ్మరి స్వామి మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు.నా చిన్ననాటి బాల్యమిత్రుడు మురళీకృష్ణకు డీఎస్సీ ఫలితాల్లో వికారాబాద్ జిల్లా నుండి ఉద్యోగం సాధించడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగం రావడంతో ట్రస్ట్ సభ్యుల సమక్షంలో చైర్మన్ కుమ్మరి స్వామి తన బాల్యమిత్రునికి ఘనంగా సన్మానం చేసి స్వీట్లు పంచినారు. నేటి యువత మురళీకృష్ణను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగరీత స్థిరపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్,ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.

# హైడ్రా పేదల జోలికి రావద్దు "వస్తే ఎర్రజెండా అండగా ఉంటుంది"

వరంగల్ లో ఇండ్లను క్రమబద్ధీకరించాలని సదస్సు
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
వరంగల్, అక్టోబర్ 01 ప్రజా గొంతుక



హైడ్రా పేదల జోలికి పోవద్దని, హైడ్రా పేరుతో పేదలను భయాందోళనలకు గురిచేయడం తగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ లో గల అబ్బూస్ ఫంక్షన్ హాల్ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పేదల ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలని సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే బాష్ మియా అద్యక్షత వహించగా కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైడ్రా ప్రభుత్వ భూములను, చెరువులు, కుంటలను ఆక్రమించిన పెద్దల కట్టడాలను కూల్చాలని, పేద, మద్య తరగతి వర్గాలను ఇబ్బంది పెట్టరాదని అన్నారు. రాష్ట్రంలో చెరువులు, కుంటల వివరాలపై శ్వేత పత్రం ప్రకటించాలని, వాటిలో పరిరక్షించాల్సిన స్థలాలలో పేదల నివాసాలు ఉంటే వారికి ప్రత్యామ్నాయం చూపాలని సూచించారు. పేద, మద్య తరగతి కుటుంబాలు అప్పులు చేసి అన్నిరకాల అనుమతులు తీసుకుని ఇల్లు కట్టుకుంటే కూల్చడం సరికాదని, వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాలకు గురవుతున్న భూములను పరిరక్షించి పేదల పరం చేసిన ఘనత సిపిఐ దని, తాము లక్షలాది మందికి ఇండ్ల స్థలాలను ఇప్పించామని అన్నారు. హైడ్రా పేరుతో అలాంటి పేదల జోలికి పోవద్దని, వరంగల్ నగరంతో సహా రాష్ట్రంలో ఎక్కడికి హైడ్రా వచ్చినా పేదలు అడ్డుకుంటారని హెచ్చరించారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా గుడిసె వాసులకు పట్టాలు ఇస్తామని మాట ఇచ్చారని, హైడ్రా పేరుతో ఆందోళన చెందుతున్న పేదలకు ప్రభుత్వం మరోసారి ప్రకటన చేసి భరోసా ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ పేదలు ఇబ్బంది పడినా ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు. అలాగే చెరువులు, కుంటలు ఆక్రమించిన వారిలో ఏ పార్టీ వాళ్ళు ఉన్నారో లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. పేదల విషయములో బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని, గడిచిన పదేళ్లలో ఒక్క మంచి పనీ చేయని ఆ పార్టీల నాయకులకు మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. ఆ రెండు పార్టీలు మోసపూరిత పార్టీలని, వారి మాటలు పేదలు నమ్మవద్దని కోరారు. ఈ ఏడాదితో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని, అనేక పార్టీలు ఆవిర్భవించి కాలగర్భంలో కలిసి పోయినా పేద ప్రజల అండతో సిపిఐ నిలబడిందని అన్నారు. సిపిఐ వందేళ్ల ఆవిర్భావం సందర్భంగా జాతీయ మహాసభలను ఖమ్మంలో నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు, ఆ సందర్భంగా 5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహిస్తామని, వరంగల్ నుండి పదివేల మంది కార్యకర్తలు తరలిరావాలని కోరారు. భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడింది సిపి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి "తక్కళ్లపల్లి శ్రీనివాసరావు"ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి అన్యాక్రాంతం కాకుండా కాపాడి పేదల ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేసింది సిపిఐ పోరాటాల వల్లనేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. వరంగల్ సదస్సు లో ఆయన మాట్లాడుతూ.. 40 ఏండ్ల క్రితమే అప్పుడు సిపిఐ నాయకులు కాళిదాసు నేతృత్వంలో భూపేష్ నగర్ లో పేదలకు ఇండ్ల స్థలాలను ఇప్పించామని, నాటి నుండి ఎస్ ఆర్ నగర్, కేఎల్ మహేంద్ర నగర్, మార్కండేయ నగర్, ఆర్ఎన్ నగర్, పైడిపల్లి, బీఆర్ నగర్ తదితర కాలనీలలో వేలాది మందికి ఇండ్ల స్థలాలను ఇప్పించామని అన్నారు. అనంతరం ప్రభుత్వాలు పేదలను పట్టించుకోక పోవడంతో గడిచిన కొన్ని సంవత్సరాలుగా తిరిగి భూపోరాటాలను కొనసాగించి బొల్లికుంట, నిమ్మాయ చెరువు, పైడిపల్లి, నర్సంపేట, వర్ధన్నపేట, గీసుకొండ, నెక్కొండ తదితర ప్రాంతాల్లో ఎర్రజెండాలు పాతి పేదలకు ఇండ్ల స్థలాల కోసం పోరాడుతున్నామన్నామని అన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, అశోక్ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, నాయకులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, అక్కపెల్లి రమేష్, గుండె బద్రి, సంగి ఎలేందర్, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, ఆరేల్లి రవి, ల్యాదెళ్ల శరత్, జన్ను రవి, కె చెన్నకేశవులు, గోవర్ధనా చారి తాళ్ల పెల్లి జాన్ పాల్, చిరంజీవి, అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ సందర్భంగా బ్రిలియంట్ స్కూల్ పిల్లలకుబహుమతులుఅందజేసినడాక్టర్ బి.నారాయణ



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ లోని చిన్న పిల్లలకు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు , మండల గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి ఎల్ నారాయణ గౌడ్ బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా డాక్టర్ బి ఎల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయులకి , విద్యార్థులకు బతుకమ్మ , దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు . దేవతామూర్తుల వేషధారణలో ఉన్న పిల్లలందరిని సన్మానించి బహుమతులు అందజేశారు . బ్రిలియంట్ స్కూల్లో పిల్లలను స్వంత బిడ్డల్ల చూసుకుంటూ చదువు నేర్పుతున్న గురువులను అభినందించారు . పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న బ్రిలియంట్ స్కూల్ మన మండల కేంద్రంలో ఉండడం చాలా సంతోషం అని అన్నారు . బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ పావని కొటేశ్వరి మాట్లాడుతూ మా బ్రిలియంట్ స్కూల్ పిల్లలను ఎంతో ఆప్యాయంగా సన్మానించి బహుమతులు అందజేసిన డాక్టర్ బి ఎల్ నారాయణ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు .

# బతుకమ్మ స్ఫూర్తితో ఆడపిల్లల్ని బతకనిద్దాం.చదవనిద్దాం,ఎదగనిద్దాం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:
అక్టోబర్ 01 షేక్ షాకీర్:
హాలియా




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ,ఐద్వా, హాలియా కమిటీ లఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగినది. అనంతరం అనుముల మండల ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, ఐద్వ జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనమ్మ మాట్లాడుతూ 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో కూడా నేటికీ మహిళ వివక్షతకు మాట్లాడుతూ రజాకార్లను తరిమికొట్టిన బట్టలిప్పి బతుకమ్మలా ఆడిన నల్లగొండ జిల్లా చరిత్ర నేటి విద్యార్థులు గుర్తు చేసుకోవాల్సిన అవసరం అన్నారు. ఆడపిల్లల్ని పుట్టనిద్దాం బ్రతకనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం నేటి సమాజంలో ఆడపిల్లలను కడుపులోనే భ్రూణ హత్యలు చేసేటి దౌర్భాగ్యమైన సమాజంలో మనందరం బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. సమాజంలో స్త్రీ లేకపోతే సమాజం సృష్టి మనగడే అంతమైపోతుందని అన్నారు. అందుకనే ఆడపిల్లలను మగవారితో సమానంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన విద్యావంతుల పైన ఉందన్నారు. నేటి సమాజంలో మహిళ అన్నిటిలో అగ్ర భాగాన నిలుస్తూ మేమంతో మాకు అంత వాటా అన్నట్టుగా విద్యార్థినిలు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. మహిళలు అంటే వంటింటి కుందేలు కాదని ఆనాడే రజాకారులకు తరిమికొట్టిన మల్లు స్వరాజ్యం పుట్టిన గడ్డ నల్గొండ జిల్లా అని గుర్తు చేశారు. మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో అందించిన స్ఫూర్తితో విద్యార్థులు అందరూ ఆకతాయిల పట్టిన అప్రమత్తంగా ఉండాలని వారు చూపిన తెగువ పారు చేసిన సేవలను ఈ బతుకమ్మ సాక్షిగా నెమరు వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆడపడుచులకు ప్రభుత్వ ఉద్యోగస్తులకు మహిళలకు విద్యార్థులకు బంధువులకు మిత్రులకు అద్వాన్సా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ బతుకమ్మ స్ఫూర్తితో ఆడపిల్లలను సమాజంలో బతకనివ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్,గోపి, వర్షిత్ సింధు,అంజలి పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలి

సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)




రైతులకు పెట్టుబడి సాయం అందించడానికి,ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ప్రతి ఎకరానికి 7500/పెట్టుబడి సాయం రైతు భరోసా పథకం ద్వారా అందిస్తామని ఇచ్చిన హామికీ కట్టుబడి వెంటనే రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేసి పెట్టుబడి సాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో చెరుకు మల్లేష్ అధ్యక్షతన సిపిఎం పట్టణ 6వ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రధాన రహదారి నుండి సబ్ మార్కెట్ యార్డ్ వరకు డబల్ రోడ్డు వెంటనే నిర్మించాలని, అండర్ డ్రైనేజీని నిర్మించాలనీ ఆయన అన్నారు. వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ పట్టణ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆత్మకూర్ పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శిగా రాచమల్ల సత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో జరిగిన మహాసభలో సిపిఎం పార్టీ ఆత్మకూరు(ఎం)పట్టణ శాఖ నూతన కార్యదర్శిగా రాచమల్ల సత్తయ్య ఏకగ్రీయంగా ఎన్నుకోవడం జరిగింది. సహాయ కార్యదర్శిగా కందడి వెంకటరెడ్డి, కమిటీ సభ్యులుగా రచ్చ బిక్షపతి, రాగటి ఆదినారాయణ, రచ్చ రమేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన రాచమల్ల సత్తయ్య మాట్లాడుతూ పట్టణంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి, పట్టణ అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్,పార్టీ మండల నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు

# దుర్గ భవాని అమ్మవారి ఉత్సవలు.

బండారి గంగాధర్ ను ఆహ్వానించిన ఆహ్వానించిన ఉత్సవ కమిటీ సభ్యులు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 01:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,అల్లిపూర్ గ్రామానికి చెందిన భవాని ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గ భవాని శరన్న అమ్మవారి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సంఘ సేవకులు, సేవరత్న అవార్డు గ్రహీత, కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్ల రామకృష్ణగౌడ్,శ్రీనివాస్ యాదవ్, సాదు శ్రీకాంత్,సాదు సాగర్, సాదు గిరిదార్,నిమ్మల వేణుగోపాల్, మన్నె వెంకట్, నర్ర ప్రశాంత్. తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ పై అసభ్యకర పోస్టు చేసిన వారిని "కఠినంగా శిక్షించాలి"

టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్
వరంగల్, అక్టోబర్ 01 (ప్రజా గొంతుక):

వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సమావేశం నిర్వహించిన అడుప మహేష్ మాట్లాడుతూ.. సభ్యత సంస్కారం మరిచి బీసీ మంత్రి కొండా సురేఖ పై అసభ్యకరమైన పోస్ట్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మహిళా నాయకులే లక్ష్యంగా బిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం పనిచేస్తుందని దాన్ని తెర వెనుక నడిపిస్తున్నది కేటీఆర్, హరీష్ రావు అని అన్నారు. సీతక్క జిహెచ్ఎంసి మేయర్ పై (ట్రోల్) చేసిన బిఆర్ఎస్ నాయకులు నేడు కొండా సురేఖ పై అసభ్యకర పోస్టులు పెట్టడం దారుణం అన్నారు. కాంగ్రెస్ మహిళా నేతల్ని టార్గెట్ చేస్తూ.. అసభ్యకర పోస్టులు పెడుతున్న బిఆర్ఎస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మహిళల గౌరవాన్ని కాపాడేలా ప్రతిపక్ష నాయకులు వ్యవహరించాలని లేనియెడల రానున్న రోజుల్లో మహిళలు తగిన రీతిలో బుద్ధి చెప్తారని అడుప మహేష్ ఘాటుగా హెచ్చరించారు.



# కుల వృత్తులకు చేయూత అందించిన చింతల వెంకట్రాంరెడ్డి.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 01:**




మెదక్ జిల్లా.శివంపేట మండలం,దంతన్ పల్లి గ్రామంలో అహరిజనులు అడిగిన వెంటనే కాదనకుంట ప్రజా సేవకులు చేసే మన శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి తన సొంత నిధులతో 30 డప్పులు ఇప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రాములు, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగం, మధు యాదవ్, గడ్డం రాజు, నాగేందర్, గజేంద్రుల నర్సింలు, శివశంకర్, సిద్ధి రాములు, మరియు దంతాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కొంతంపల్లి గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు మోహన్ రెడ్డి, ధర్పల్లి పెద్ద కృష్ణ,లక్ష్మారెడ్డి, కుల్ల వెంకటేష్, చాకలి రవి, తాజా మాజీ వార్డ్ మెంబర్ సాయిరాం, జంగం భూమలింగం, నాగరాజు, నందు, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తిరుమల తిరుపతి లడ్డు పవిత్రను దెబ్బతీసినటువంటి వారిని కఠినంగా శిక్షించాలి

బ్రాహ్మణ అర్చక పురహితుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత క్షీరాభిషేకం
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అర్చక బ్రాహ్మణ పురోహితుల ప్రోత్బలంతో మంగళవార నాడు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీ నెయ్యి అపవిత్రతను వ్యతిరేకిస్తూ వెంకటేశ్వర టెంపుల్ లో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది. అనంతరం ర్యాలీ ప్రదర్శన జరిగింది తిరుమల లడ్డును కల్తీ చేయడం తీవ్రమైన దుర్గా దుర్మార్గమైన చర్య గడిచిన ఐదేళ్ల ప్రభుత్వంలో ఎన్నో అక్రమాలు జరిగాయి చెప్పడానికి కూడా వీరు లేనటువంటి పదార్థాలు పంది కొవ్వు చేప నూనె గో కొవ్వు ఇలాంటి పదార్థాలు కలిపి ఒక పథకం ప్రకారం కల్తీ చేయడం జరిగింది. పూర్తిగా తిరుమలలోని అన్యమత ఉద్యోగస్తుల వల్లే ఈ యొక్క కల్తీ వారికి సాధ్యమైంది తిరుమలలో అన్యమత దివాసులను వెంటనే తొలగించాలని కూడా పురోహిత సంఘం డిమాండ్ చేస్తుంది. దేవాదాయ శాఖను రెండు రాష్ట్రాలలో తొలగించాలి. స్వామీజీలతో పీఠాధిపతులతో ఆధ్యాత్మికవేత్తలతో కూడిన ధార్మిక పరిషత్ ను ఏర్పాటు చేయాలి. వివిధ దేవాలయంలో ఉన్నటువంటి వాణిజ్య సముదాయాలను హిందువులకే కేటాయించాలి.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్ .అయ్యగారు రామకృష్ణ అయ్యగారు .రాజేంద్ర అయ్యగారు పురుషోత్తం .అయ్యగారు విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి వేముల రమేశ్. వేముల హరిప్రసాద్. వేముల అశోక్ .వైద్య శ్రీనివాస్ . పెద్దపెల్లి పుల్లయ్య .మర్రి స్వామి. కటకం నాగరాజు. వారాల నరేష్ .ఉరుసు నరసయ్య. ప్రీతం. శేఖర్. వేముల స్వాతి. గాజంగిమౌనిక. గంగుల స్వరూప .గాలి వనజ. గాదాసు కావ్య .సిద్ద మల్ల శైలజ .ఆంకర్ మంజుల .సత్తమ్మ .మారిశెట్టి విద్యారాణి .శ్రీరాములు వినోద. తదితరులు పాల్గొన్నారు

# ఎంఇఓ గా పదోన్నతి పొందిన గురువు మహాదేవ రెడ్డి గారిని సన్మానించిన పూర్వ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆత్మకూరు ఎం మండల విద్యాధికారి గా ఇటీవల పదోన్నతి పొందిన మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహాదేవ రెడ్డి గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు . ఈ కార్యక్రమంలో తవిటి హరిబాబు , గట్టు శేఖర్ ,పోతగాని శ్రీనివాస్ ,తవిటి సంతోష, పంజాల వరలక్ష్మి, తవిటి రాజు, ఎండి శానూర్, మల్లం సతీష్ పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలు జరుపుకున్న జడ్పీహెచ్ఎస్ స్కూల్ పిల్లలు

**ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్(ఎం)**



ఆత్మకూర్ మండల పరిధిలో కొరటికల్ గ్రామంలోబతుకమ్మ సంబరాలు జడ్.పి.హెచ్.ఎస్ కొరటికల్ లో రేపటి నుండి జరిగే ఎంగిలి పూలబతుకమ్మ పర్వదిన సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ ను పేర్చుకొని డప్పు చప్పుళ్లతో స్వాగతించి పాటలతో ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ,ఉపాధ్యాయులు అనురాధ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుపుకునే పూల పండుగ బతుకమ్మను చిన్నారి విద్యార్థినిలు నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, బతుకమ్మ పాటలతో ఆడి పాడారు, చిన్నారి విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులతో విచ్చేసి ఉత్సాహంతో పాల్గొన్నారు. ప్రకృతి పూలను పూజించే పండుగ బతుకమ్మను తెలంగాణ ప్రజలంతా ఆనంద ఉత్సవాలతో ఈ సంవత్సరంకూడా నిర్వహించుకోవాలని పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి గారు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి గారు కార్యక్రమాన్ని ప్రారంభించారు వారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయురాల్లు చక్కని పాటలతో బతుకమ్మ లాడారు దీంతో పాఠశాల వాతావరణం అంతా సందడిగా మారింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# బతుకమ్మ చీరలు పంచిన మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల**



మున్సిపాలిటీలో మంగళవారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు ఆధ్వర్యంలో కీర్తిశేషులు కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పట్టణంలోని 25,26,27,28,29 వార్డులకు బతుకమ్మ పండుగ కానుకగా ఆడపడుచులకు చీరలు పంపిణీ మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ,కోడలు శైలేఖ్య ఆడపడుచులకు పంపిణీ చేసినారు

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ల కాంగ్రెస్ నాయకులు, నాయకురాలు ,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# జిల్లా కోర్టులో స్వచ్ఛభారత్ నిర్వహించిన "జిల్లా ప్రధాన న్యాయమూర్తి"

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించిన
వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి నిర్మలా గీతాంబ
వరంగల్, అక్టోబర్ 01 (ప్రజా గొంతుక):




పరిశుభ్రమైన ఆరోగ్యవంతమైన భారత్ ను ఆవిష్కరించాలన్న మహాత్ముని కలను నిజం చేసి చూపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కోర్టు ఆవరణలో చీపురు చేతబట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చివేయడం జరిగింది. కోర్టు సిబ్బంది ప్రతి ఒక్కరూ చెత్తను కోర్టు ఆవరణలో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని ప్రధాన న్యాయమూర్తి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ.. చురుకైన భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించడం, పారిశుద్ధ్యంపైన దృష్టిని కేంద్రీకరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒక అలవాటుగా మారాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కోర్టు ఆవరణలో, పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వస్తువులను నివారించి, ప్రత్యామ్నాయంగా పేపర్ వస్తువులను గానీ, వేరే ఇతర వస్తువులను గానీ ఉపయోగించాలని సూచించారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో న్యాయమూర్తులు మనీషా శ్రావణ్ ఉన్నమ్, ఎం సాయికుమార్, చండీశ్వరీ దేవి, శశి మరియు వరంగల్ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడుబాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన మహేష్ గుప్తా.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 01:**





మెదక్ జిల్లా.శివంపేట మండలం,శభాష్ పల్లి గ్రామానికి చెందిన మూడు బాధిత కుటుంబలకు ఆర్థిక సహాయం ,జోడు సాయినాథ్

అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించి తన సొంత నిధులతో 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.2.శభాష్ పల్లి గ్రామానికి చెందిన పడిగే బాబు అనుమానాస్పదంగా చెరువులో పడి మృతి చేందిన విషయం తెలుసుకున్నా ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ పబ్బ మహేష్ గుప్తాఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.3. జోడు వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతునా విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు అర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పార్వతీసత్యం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చందనబోయిన భిక్షపతి, ఆకుల విజయ్,మారకంటి మధు,ఆకుల శ్రీనివాస్,చందానబోయిన బాలేష్, దాసరి మహేష్,పాండగారి వెంకటేష్, మనోహర్, అరవింద్, షేక్ ఇస్మాయిల్,షేక్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ మాకు న్యాయం చేయాలి.

**ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట అక్టోబర్ 01**



హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో మత్స్యశాఖకు సంబంధించిన కొంతమంది మాత్రమే చలివాకు ప్రాజెక్టులో చేపలు పట్టి స్వార్థపూరితంగా లాభం పొందుతున్నారని మత్స్యశాఖ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మాందారి పేట, శాయంపేట, పెద్ద కోడె పాక గ్రామ మత్స్య కార్మికులు సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ చైర్మన్ గండి రాజమౌళి ఎన్నికల ముందు కార్మికుల అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. 3 సార్లు జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించినప్పటికీ మత్స్య కార్మికులకు న్యాయం చేయడం లేదని వాపోయారు. 1400 మంది ఓటర్లు ఉన్నారని అందులో 50 మంది మాత్రమే చలివాకు ప్రాజెక్టులో చేపలు పట్టుకుంటున్నారని తెలిపారు. మిగతా వారికి అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. అప్పులు తెచ్చి ఏడు లక్షలు చెరువు రకం అప్పులు చెల్లించినట్లు తెలిపారు. చేపలతో జీవనం కొనసాగించే మత్స్య కార్మికులు ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా చైర్మన్ రాజమౌళి జోక్యం చేసుకొని మత్స్య కార్మికులందరికీ తగు న్యాయం చేసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో బందారు పైడి, కుక్కల పెద్ద సంతోష్, నిమ్మల రాజు, ముత్తయ్య, సాధు కుమారస్వామి, కూరాకుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 01**




హనుమకొండ జిల్లా మండలంలోని వివేకానంద పాఠశాల లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను పాఠశాల ఆవరణలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమకొండ కుమారస్వామి బతుకమ్మ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మౌనిక, మమత,రమాదేవి, సుజాత ,శ్రీలత, ఉష,కావ్య, తిరుపతి,మరియు బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటపాటలతో బతుకమ్మ పండుగ

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెం లో ముందుగానే దసరా పండుగ వాతావరణం మన పాఠశాలలో సాంస్కృతిక పాటలతోటి ఆటలతోటి సాంప్రదాయక దుస్తులతోటి ఎంతో చక్కగా అలంకరించుకొని మన పాఠశాల పిల్లలు వచ్చి సాంస్కృతిక కార్యక్రమాల తోటి పాటలతోటి బతుకమ్మ పాటలతోటి పాఠశాల దద్దరిలేటట్టు గాండీవం ,బతుకమ్మ నృత్యం చేస్తూ బతుకమ్మ పాటల తోటి ఎంతో చక్కగా నిరాడంబరంగా ముందుగానే మన పండగ వచ్చిందా అనిపించే విధంగా మన ఆడపిల్లలు చక్కగా అలంకరించుకొని తమ యొక్క ఆటలతో పాటలతో ఉపాధ్యాయులను మరియు తల్లిదండ్రులను విద్యార్థులను మెచ్చుకునే విధంగా తమ యొక్క నృత్య ప్రదర్శన చేస్తూ ఇటువైపు ఉపాధ్యాయుల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో మరియు పిల్లల తోటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఇలాంటి వాతావరణం మరొకసారి వస్తదా అనే విధంగా మా జీవితంలో ఇంతవరకు ఇంత చక్కగా మన పాఠశాలలో జాతర వాతావరణం ఏర్పడలేదని పిల్లలు నవ్వుతూ పాడుతూ నృత్యాలతో దసరా పండగ పండగను ముందుగానే వచ్చింది అనే విధంగా నృత్యం చేసి అందర్నీ అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురేళ్ళ శ్రీనివాసులు మాధవరెడ్డి అరుణ పురుషోత్తమ చారి విజయ లక్ష్మీ రమేష్ రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# చెన్నూరు నియోజకవర్గంఅభివృద్ధికి78కోట్లు మంజూరు

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మంగళవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హైదరాబాద్ లో సెక్రటేరియట్ లో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,సీతక్క ని కలిసి చెన్నూర్ నియోజకవర్గంలో కొత్త రోడ్లకు నిధులను వరదలవలన నష్టపోయిన రోడ్లను వెంటనే బాగు చేయించడానికి నిధులను విడుదల చేయాలని మంత్రులను కలిశారు దానికి అనుకూలంగా స్పందించిన మినిస్టర్లు ఆర్ అండ్ బి నిధుల నుండి 57కోట్లు ,పంచాయతీ శాఖ నిధుల నుండి 21 కోట్లు మంజూరు చేసినట్లు ఆర్ అండ్ వైశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క జీవో జారీ చేశారని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా దాసి శ్రావణ్ కుమార్

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 01**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గోవిందపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా దాసి శ్రావణ్ కుమార్ ఎన్నికయ్యారు మంగళవారం గోవిందా పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత సమావేశం జరిగింది రాబోయే రోజుల్లో పార్టీని పటిష్టపరచడానికి తగు సూచనలు, సలహాలు చేశారు మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి పాల్గొని గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నర్ర రాజు, ఉపాధ్యక్షులుగా బొత్స మహేందర్, బైరి రాజకుమార్, సంయుక్త కార్యదర్శిగా రాజేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా కాల్వల సతీష్ లను ఎన్నుకున్నారు. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ఎన్నికకు సహకరించిన నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, మాజీ ఎంపీటీసీ, ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షులు మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రసాద్, బైరి శ్రీను, నాయకులు కొమ్ముల శివ, గడిపే విజయ్, మోహన్, కరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భారత సేవారత్న నేషనల్ అవార్డుఅందుకున్న వెంకటలక్ష్మి

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ వారు నిర్వహించిన రవీంద్రభారతిలో జరిగిన స్టాఫ్ వయోలెన్స్ ఉమెన్స్ అండ్ గర్ల్స్ అవర్నెస్ ప్రోగ్రాం లో భారత్ సేవా రత్న నేషనల్ అవార్డు -2024 వెంకటలక్ష్మి అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న విషయం తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి దబ్బటి శేఖర్ చరవాణి ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ నేను చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి పి ఇ టి గా పని చేశారని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆయన కోరారు.

# వయోవృద్ధుల సేవలకు సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్ కి సన్మానం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 01:షేక్ షాకీర్:నల్లగొండ జిల్లా**

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆఫీస్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ డే సందర్భంగా వృద్ధుల కోసం చేస్తున్న సేవలకు సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్ కి జిల్లా అదనపు కలెక్టర్ అడిషనల్ ఎస్పీ మరియు జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని చేతుల మీదుగా గౌరవ సన్మానం పొందడం జరిగింది.వృద్ధులకు చేస్తున్న సేవల గాను పలువురు అభినందనలు తెలియజేశారు.



# జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుభ్రం చేసిన “బిజెపి శ్రేణులు”

**జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశానుసారం**
**పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి, గాంధీ జయంతి సందర్భంగా**
**జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులతో కలసి శుభ్రం చేసిన**
**వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్**

వరంగల్, అక్టోబర్ 01 (ప్రజా గొంతుక):



జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాశ్ నడ్డా ఆదేశాల మేరకు “సేవా పక్షం” పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి, గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించాల్సిన వివిధ కార్యక్రమాలు లో భాగంగా మంగళవారం వరంగల్ జిల్లా, తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గలో స్వాతంత్ర సమరయోధుడు, జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులతో కలసి శుభ్రం చేసిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్ అనంతరం మాట్లాడుతూ.. దేశం కోసం నిస్వార్థంగా తమ జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని మహాత్మాగాంధీ విగ్రహాన్ని శుద్ధి చేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, బీజేపీ సీనియర్ నాయకుడు సముద్రల పరమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు పైర్ధ ఆనంద్ ఎరుకుల రఘునరెడ్డి, కనుకుంట్ల రంజిత్, దీందయాల్, జిల్లా కార్యదర్శిలు గోకె వెంకటేష్, తడుక అశోక్, డివిజన్ అధ్యక్షుడు పైర్ధ సజన్, కోమాకుల నాగరాజు, సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీపరిపాలఇస్తున్నరాష్ట్రాలలో రైతురుణమాఫీ చేశారా

కాంగ్రెస్ అమలు చేస్తున్న సబ్సిడీలను ఎక్కడ ఇచ్చింది?. బీజేపీ నాయకుల దొంగ దీక్షలను అన్నదాతలు నమ్మరు గడ్డం శేఖర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షులు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



ఏ రాష్ట్రంలో బీజేపీ రైతు రుణాలు మాఫీ చేసిందా,కాంగ్రెస్ అమలు చేస్తున్న సబ్సిడీలను ఎక్కడ ఇచ్చింది?దొంగ దీక్షలను అన్నదాతలు నమ్మరు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీల్లో ఒక సంక్షేమ పథకమైనా... బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు చేసిందా అని గడ్డం శేఖర్ యాదవ్ శంషాబాద్ మండల్ కాంగ్రెస్,పార్టీ,అధ్యక్షులు,ప్రశ్నించారుఏకకాలంలో రూ.2లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో దొంగ దీక్షలకు బీజేపీ నేతలు దిగితే.. హైడ్రా పేరుతో డ్రామారావు హైడ్రామా చేస్తున్నారని మండిపడ్డారు.ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ దేనన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా రెండు పార్టీలకు సిగ్గు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు గడ్డం శేఖర్ యాదవ్,సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన చేస్తుంటే గజినీ అయితే... ప్రభుత్వ సంస్థలను తెగనమ్ముతూ కార్పొరేట్ పాలన చేస్తున్న మోడీ ఏమవుతారో చెప్పాలని కేంద్రమంత్రులు, రాష్ట్ర నాయకత్వాన్ని శేఖర్ యాదవ్ ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల మెప్పుకోసమే బీజేపీ, బీఆర్ఎస్ కలిసి నాటకం ఆడుతున్నాయన్నారు,అన్నారు.

# సిపిఎం పార్టీ రెండుశాఖల కార్యదర్శులు ఏకగ్రీవం ఎన్నిక

కార్యదర్శులుగా పొట్ట రమేష్ ఊకే లక్ష్మి

ప్రజా గొంతుక అక్టోబర్ 1

అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి మండలంలో మోగరాలగుప్ప సిపిఎం పార్టీ శాఖా మహాసభలలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన మొగరాలగుప్ప రెండు శాఖల మహాసభలో నూతన కార్యదర్శిలుగా పొట్ట రమేష్,ఊకే లక్ష్మి లను శాఖ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికైన నూతన కార్యదర్శులు పొట్ట రమేష్ ఊకే లక్ష్మి లకు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.ఎన్నికైన నూతన కార్యదర్శులు ఉద్దేశించి పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ.పార్టీ ఇచ్చిన కార్యక్రమాల అమలుకు కృషి చెయ్యాలని,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరుస్తూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ కర్తవ్యాలను అమలుకు కృషి చేయాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నిమ్మల మధు,ఊకంటి రవికుమార్ కిశారి వెంకటరావు గడ్డం వెంకటేశ్వర్లు కొరసం వెంకటేశ్వర్లు శాఖ సభ్యులు కోంద్రు పాపమ్మ కీసర భద్రయ్య కీసరి నాగరాజు కీసరి వెంకటమ్మ గుండి వెంకటమ్మ తానం బుల్లెమ్మ తానం అంజలి బయట బైట గోపమ్మ తానం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# క్వారీలపై చర్యలు తీసుకోవాలి

ప్రజా సంఘాల నాయకులు మైలారం జంగయ్య ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం




అక్రమంగా క్వారీలు నిర్వహిస్తూ జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్న స్టోన్ క్రషర్ల పై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ శ్రీనివాస్ రావుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ప్రజా పోరాట సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీస శ్రీనివాస్ మైలారం జంగయ్య మాట్లాడుతూ అక్రమ క్వారీలు నిర్వహించే క్రషర్ యజమానులు రాళ్ళ సొమ్మును దోచుకొని కోట్లు గడిస్తున్నారని, పేదలు మాత్రం ఇండ్లు పర్రెలు వట్టి లక్షలాది రూపాయలు నష్టపోయారని తక్షణం వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పర్మిషన్ ఒకచోట తవ్వేది మరోచోట జరుగుతున్నా చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు? ముఖ్యంగా మైనింగ్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ఆదాయానికి గండి పడేలా చేస్తున్నారని అన్నారు.మూడు వే బిల్లులు చూపి ముప్పై ట్రిప్పుల రాయితీస్తున్నారని,ఖనిజ సంపద మొత్తం లూటీ చేస్తున్నా అధికారులు మాత్రం మామూళ్ళ మత్తులో మునిగారని ఇకనైనా కళ్లు తెరవాలని హితవు పలికారు.డీటీపీఎస్,ఈటీస్ విధానంలో సర్వే చేసి అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వట్టిపల్లి సుదర్శన్,మైలారం సుదర్శన్, బాలరాజు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సేవలకు ఉత్తమ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ గా మునగాల నాగిరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 01: షేక్ షాకీర్: నల్గొండ జిల్లా




వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో వయోవృద్ధులకు అందించిన సేవలకు గానూ నల్గొండ జిల్లాతెలంగాణ రాష్ట్ర స్థాయిలో సీనియర్ సిటిజన్ సంక్షేమానికై ఉత్తమ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ గా మునగాల నాగిరెడ్డి తెలంగాణ రాష్ట్ర మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క చేతుల మీద అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్గొండ వయోవృద్ధుల కోసం చేస్తున్న సేవలను పలువురు అభినందించారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

రామగుండం సిపి కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపిఎస్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




మంగళవారం రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ మాట్లాడుతూ సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామగుండం సిపి ఎం శ్రీనివాస్ ఐపీఎస్ హెచ్చరించారు.

# పువ్వులను పూజించే సాంప్రదాయం తెలంగాణ ఆడపడుచులకు దక్కింది

/ కోమటిరెడ్డి లక్ష్మి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



ప్రపంచంలో ప్రతి దేవుడిని పూలతో పూజిస్తాము కానీ ఆ పూలనే పూజించే సంప్రదాయం తెలంగాణ ఆడపడుచులకే దక్కిందని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని,త్రినిటీవిద్యాసంస్థలు ఏర్పాటు చేసిన 24 అడుగుల బతుకమ్మ కార్యక్రమానికి వచ్చిన లక్ష్మీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంటూ విద్యార్థుని విద్యార్థులతో ఆనందంగా ఆహ్లాదంగా బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలాటం ఆడారు .పిల్లలు ఉద్దేశించి మాట్లాడుతూ ఉగ్రరూపమైన సూర్యుని చూపెడుతూ బాలబాలికలు బతుకమ్మ చుట్టూ ఆడుతూ ఉంటే సూర్యుడు వెలవెల పోయాడు అని అన్నారు. 3000 మంది త్రినిటీ బాలబాలికలతో ఈ కార్యక్రమాన్ని పంచుకోవడం ఎన్నటికీ మరువలేని అనుభూతిని కలిగించిందని అన్నారు. భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి నన్ను ఆహ్వానించిన త్రినిటీ విద్యాసంస్థలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు .ఈ కార్యక్రమంలో మొట్టమొదటి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు,రాజగోపాల్ రెడ్డి కోడలు తరుణ్యా సంకీర్త రెడ్డి,వివిధ వార్డులకు కౌన్సిలర్లు మండల బ్లాక్ అధ్యక్షులు ,పుర ప్రముఖులు ,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ,మండల గాంధీ గ్లోబల్ సభ్యులు వెన్ రెడ్డిసంధ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల నిర్వహణలో జరిగినది

# దుమ్ముగూడెం టాలెంట్ క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం సీఐ అశోక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో ఆటలతోనే ఆరోగ్యం సాధ్యమని క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం ఉంటారని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు.ములకపాడు హాస్పిటల్ క్రీడా మైదానంలో దుమ్ముగూడెం టాలెంట్ క్రికెట్ లీగ్ ఆయన దుమ్ముగూడెం సిఐ అశోక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.యువ దశ నుంచే క్రీడలు ఆడితే శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారన్నారు. క్రికెట్ పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించడం. ఇంతటి మంచి క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందించి వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎటువంటి ఘర్షణలు లేకుండా నిర్వహించాలని సూచించారు. దుమ్ముగూడెం సిఐ అశోక్ మాట్లాడుతూ.యువత క్రీడల్లో రాణించాలని చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి లక్ష్యాలను నెరవేర్చుకోవాలని తెలిపారు.క్రీడలు కెరీర్ డెవలప్మెంట్కు కూడా ఉపయోగపడుతాయని,క్రీడాకారులు ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని వివరించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,సీఐ అశోక్ గారు బ్యాటు బంతితో మైదానంలో కొద్దిసేపు క్రికెట్ను ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సీతమ్మ,ఎస్సై గణేష్, మండల అధ్యక్షుడు వినిల్,అబ్బులు కాంగ్రెస్ నాయకులు శివాజీ,దర్శి సాంబశివరావు, పిలక వెంకటరమణారెడ్డి,కుంజ శ్రీనివాస్ రావు,ఉబ్బ వేణు,కోడి చంటి , బాలాజీ,స్వామి,తునికి కామేష్, నిర్వాహణ కమిటీ సభ్యులు రేసు శ్రీను, తెల్లం హరికృష్ణ,రఘు , రాము,సుమన్,హేమంత్,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా ఉత్సవాలు ప్రారంభం.





**వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**

చిన్నంబావి మండలం గడ్డ బస్వాపూర్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను ఘనం గా ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో భాగంగా చిన్నారులు బతుకమ్మను చేసి బొడ్డెమ్మలు ఆడుతూ,నృత్యాలు చేస్తూ కోలాటలతో కనువిందులు చేశారు.అనంతరం వారు తయారు చేసిన బతుకమ్మలను, కృష్ణానది లో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, తో పాటు అంగన్వాడి టీచర్ వెనమ్మ, ఆయా పుష్పవతి,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడి "గుడిల జోలికి వస్తే ఊరుకునేది లేదు"

**వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్**
**వరంగల్, అక్టోబర్ 01 (ప్రజా గొంతుక):**




వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండించిన వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఉనికి కోసమే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నాడని, పోలీస్ ఆఫీసర్ గా చేసిన, ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలు కానీ సమాజం గుర్తించకపోవడంతోనే, ఐడెంటి క్రైసిస్ లో భాగంగా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని గంట రవికుమార్ ఎమ్మెల్యే పై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ లో కొంతమంది రాజకీయ నాయకులు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చర్చల్లోకి వచ్చి టీవీలలో పేపర్లో కనిపించడం ఒక సాంప్రదాయంగా మార్చుకున్నారు. వీళ్ళందరూ.. హిందూ సమాజం పైన హిందూ దేవి దేవతల పైన హిందూ దేవాలయాల పైన ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారింది. గుడి గురించి మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు చర్చి మసీదు మదర్సా ల గురించి మాట్లాడే దమ్ముందా..? భారతదేశ ప్రాచీన ఆత్మ దేవాలయం. భారతదేశంలో జ్ఞానబోధ ప్రారంభమైంది గుడి నుండి బడులు లేని కాలంలో కూడా భారతదేశంలో విద్యను గుడి కేంద్రంగానే నేర్పించేవారు. గురుకుల విధానం ప్రారంభమైంది గుడి నుండి దేవాలయమైన దేవుడైన ఈ దేశ ప్రజలకు ఓ నమ్మకం. ఆ నమ్మకాన్ని తప్పుపట్టడం అవివేకం. ఒక శాసన సభ్యుడిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వ్యక్తి కేఆర్ నాగరాజు ఇలా ఒక మతంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని, ప్రతీ హాస్పిటల్ ముందు ఒక గుడి ఉంటుంది. అంతరిక్షంలో జరిగే పరిశోధనలకు నిలయమైన ఇస్రో శాస్త్రవేత్తలు సైతం రాకెట్ ప్రయోగానికి ఉపగ్రహ ప్రయోగానికి ముందు దేవుడి ముందు పూజలు చేస్తారు. అంబేద్కర్ సైతం బుద్ధ ఆలయంలోనే తన జ్ఞానాన్ని ఇతరులకు పంచాడు. భారతదేశంలో శాస్త్ర వైజ్ఞానిక పరిశోధనలు అన్నీ గుడి కేంద్రంగానే ప్రారంభమయ్యాయి. ఈ కనీస పరిజ్ఞానం లేకుండానే చట్టసభల్లోకి వెళ్లడం దురదృష్టకరం. హిందూ దేవి, దేవతల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. దళిత వాదం ముసుగులో హిందుత్వంపై దాడి చేస్తామంటే చూస్తూ ఊరుకోం హిందూ దళిత సంఘాలు కూడా నీ వైఖరిని దుయ్యబడుతున్నారు. ఎస్సీ వర్గీకరణను కూడా తప్పు పట్టిన ఘనుడు ఈ ఎమ్మెల్యే నాగరాజు. దళితుల్లో నిన్న వర్గాలకు చెందిన అట్టడుగు వర్గాల వారిని కూడా అభివృద్ధిలోకి తీసుకురావాలని, ఎస్సీ లలోని ఏ బి సి డి వర్గీకరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

సుప్రీంకోర్టు తీర్పును సైతం వ్యతిరేకించడం ఎమ్మెల్యే నాగరాజు మానసిక స్థితిని తెలియజేస్తుంది. సుప్రీంకోర్టు తీర్పును సైతం గౌరవించాలని ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి ప్రజాప్రతినిధి కావడం దురదృష్టకరమని బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తీవ్రపరిమాణలు ఉంటాయని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ హెచ్చరించారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్

**వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**




ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలతో పూర్తి అయిన పోషక పునరావాస కేంద్రం జిల్లాలోని స్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు సద్వినియోగం చేసుకోవాలి ఆసుపత్రిలో అత్యవసర శస్త్ర చికిత్సల తో పాటు వైద్య విద్యార్థుల శిక్షణకు ఉపయోగ పడేవిధంగా అత్యాధునిక పరికరాలతో ఆధునిక శస్త్ర చికిత్స గదిని ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నర్సింగాయ పల్లి వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు, వైద్య సిబ్బందితో పోషక పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎత్తుకు తగ్గ బరువు, వయసుకి తగ్గ ఎదుగుదల లేని పిల్లలకు ఉచిత వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. 5 పడకల వసతితో అన్ని మౌలిక వసతులతో ఏర్పాటుచేసిన ఎన్.ఆర్.సి కేంద్రంలో చిన్న పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం, వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం, రక్త హీనత వంటి రుగ్మతలతో బాధపడుతున్న పిల్లలను ఎన్.ఆర్.సి సెంటరులో చేర్చి పిల్లలకు ఉచితంగా పౌష్టికాహారం, నిపుణులైన వైద్యులతో వైద్య సేవలు పొందాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రితో పాటు నర్సింగాయ పల్లి వద్ద గల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు ముందుగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలో అవుట్ పేషంట్ విభాగం, లేబర్ వార్డు, పురుషుల వైద్య వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్యుల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. అన్ని వసతులతో శస్త్ర చికిత్స ఆపరేషన్ థియేటర్ ను సిద్ధం చేయాలని అత్యవసర సేవల కొరకు ఆసుపత్రికి వచ్చే రోగులకు శస్త్ర చికిత్సలు చేయడంతో పాటు వైద్య కళాశాల విద్యార్థుల శిక్షణకు ఉపయోగపడే విధంగా రూపొందించాలని సూచించారు. అదేవిధంగా ట్రామ కేర్ యూనిట్ సైతం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతు, మార్పు చేర్పులు పనులు త్వరగా పూర్తి చేయాలని టి.ఎస్.యం. ఐ.డి సి. సహాయ ఇంజనీరు శివ ను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, చిన్న పిల్లల వైద్యులు డా. చంద్రమోహన్, ఎ. ఈ. శివ, వైద్య సిబ్బంది తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# శ్రీ అరబిందో డిగ్రీ కళాశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**



జిల్లా కేంద్రంలోని శ్రీ అరబిందో డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ పార్టీతో పాటు ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.విద్యార్థినిలు ఆట పాటలతో అనేక నృత్యాలతో అలరించడం జరిగింది.ఈ కార్యక్రమం తదనంతరం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొండేటి రాజీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆట పాటలతో పాటు చదువులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల నరసింహులు,బైరగొని రాజేష్,బొట్ల మహేందర్,అల్లం స్వామి,రావుల ఉపేందర్,గుగులోతు మహేందర్,బిట్ల శ్రీనివాస్,భార్గవి,అనూష,సుహాసిని,చింత ప్రసాద్,యాసారపు పరుషరాములు మిగత అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సంస్కృతి తెలంగాణ సొంతం

**/బాల లక్ష్మి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు**
**ప్రజా గొంతుకున్యూస్/ చౌటుప్పల్**



విలక్షణమైన ప్రత్యేక సంస్కృతి తెలంగాణ సొంతమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో పూలను ప్రకృతిని పూజించే సంస్కృతి తెలంగాణకు మాత్రమే సొంతమని ఆమె అన్నారు.నేటితరం వాళ్ళం ఆ సంస్కృతిని కొనసాగిస్తూ వచ్చే తరానికి అందించాలని అన్నారు.ఈ బాధ్యత విద్యార్థులపై ఇంకా ఎక్కువ ఉందని నేటి వాట్సాప్, ఫేస్బుక్ తరహాలో కూడా బతుకమ్మ సంస్కృతిని కాపాడడం కోసం నలంద విద్యార్థులు ఇంతటి చక్కని కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని ఆమె అభినందించారు.ఆమె విద్యార్థులతో కలిసి బతుకమ్మను ఆడారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వల్లమల్ల రాజశేఖర్ కళాశాల ప్రిన్సిపల్ పోలు విష్ణుకుమార్ డైరెక్టర్స్ వలిగొండ శ్రీనివాస్ మల్లేశం సిలివేరు దుర్గయ్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కట్టల లింగస్వామి మరియు అధ్యాపకులు శ్రీనప్ప లింగయ్య రాములు నాగలక్ష్మి మహేష్ చంద్రశేఖర్ శివప్రసాద్ శంకర్ శ్రీదేవి మాధవి ప్రియాంక యాదగిరి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు


**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**



జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్? లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు.వేడుకలను వరంగల్? జోన్? డీజీఎం రిజ్వానా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్? పర్వానా మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని,పూలను కొలుస్తూ మహిళలు జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని అభివర్ణించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు,ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు.కార్యక్రమంలో డీన్?విక్రమ్,ఏఓ నర్సింహచారి,ఈ చాంప్స్?వీపీ సుష్మ,ఈ కిడ్స్?వీపీ శ్రీలేఖ,ఉపాధ్యాయునులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి లో గీత కార్మికునికి గాయాలు..

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**



ఓదెల మండలం పోత్కపల్లి లో ఈత చెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి గాయాలయ్యాయి. పోత్కపల్లి గ్రామానికి చెందిన నగునూరి శ్రీనివాస్ గౌడ్ అనే గీతా కార్మికుడు వృత్తిలో భాగంగా ఈత చెట్టు ఎక్కి గీస్తుండగా మోకు జారి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ గౌడ్ నడుం బాగం లో గాయాలు కాగా ప్రమాదం గమనించిన తోటి గీతా కార్మికులు 108 కు సమాచారం అందించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రభుత్వం స్పందించి వెంటనే ఎక్షగ్రేసియా ప్రకటించి గీతా కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

# శ్రీ విశ్వ భారతి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు...

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**



ఓదెల మండలం జీలకుంట లోని శ్రీ విశ్వభారతి విద్యానికేతన్ పాఠశాల యందు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుపుకునే పూల పండుగ బతుకమ్మను చిన్నారి విద్యార్థినిలు నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, బతుకమ్మ పాటలతో ఆడి పాడారు, చిన్నారి విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులతో విచ్చేసి ఉత్సాహంతో పాల్గొన్నారు. ప్రకృతి పూలను పూజించే పండుగ బతుకమ్మను తెలంగాణ ప్రజలంతా ఆనంద ఉత్సవాలతో ఈ సంవత్సరంకూడా నిర్వహించుకోవాలని పాఠశాలకరెస్పాండెంట్ తాటి సంతోష్ గౌడ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల పాల్గొన్నారు.

# పెబ్బేరు పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,



**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**

వనపర్తి జిల్లా లోని పెబ్బేరు పోలీస్ స్టేషన్ ఈ రోజు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ , ఆకస్మికంగా తనకి చేశారు పెబ్బేరు పిఎస్ నందుగల పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత ఎస్సై శ్రీ హరి ప్రసాద్ రెడ్డి ని అడిగి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ల వారీగా కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు,క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, తదితర కేసులను, మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలనిఆదేశించారు.అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను లోఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా బస్టాండ్కు ఎదురుగా ఉన్న ఏటీఎం ను పరిశీలించి నిందితులను త్వరగా పట్టుకోవాలని ఎస్సై సీఐలను ఆదేశించారు.ఎస్పీ తో పాటు వనపర్తి డిఎస్పి శ్రీ జయ వెంకటేశ్వరరావు కొత్తకోట సిఐ రాంబాబు పెబ్బేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్.ఆర్.ఎస్, యూ.డి.ఏ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష...




**పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 పైలెట్ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం వివిధ ప్రభుత్వం ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు వల్ల వచ్చే లాభాలు తదితర అంశాలను ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు రాజస్థాన్ మహారాష్ట్ర వంటి 4 రాష్ట్రాల్లో పర్యటించి , ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన, వీటి వల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2 గ్రామ పంచాయతీ లేదా 1 గ్రామ పంచాయతీ, 1 డివిజన్ తీసుకుని పైలెట్ విధానం ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని అన్నారు. అక్టోబర్ 3న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, అక్టోబర్ 8 వరకు బృందాలు సర్వే నిర్వహించి వివరాలు సేకరించాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాలకు చెక్ చేసుకోవాలని , అక్టోబర్ 10 సాయంత్రం నాటికి 238 పైలెట్ మోడ్ లో వచ్చిన వివరాల నివేదిక అందించాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ అమలులో వచ్చే లోపాలను సవరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఈ కార్డు కీలకం అవుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, డిజిటల్ కార్డులో వివరాల నమోదుకు సంబంధించి ఐటీ పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు నిపుణులు కేటాయిస్తామని అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్ లో నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో జారీలో ఎదురయ్యే ఇబ్బందులను పైలెట్ ప్రాజెక్టుల ద్వారా తెలుసుకొని వాటిని సవరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ 2020 సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని, ప్రభుత్వం పాలసీ పరమైన నిర్ణయం తీసుకుని 3 నెలలు గడిచిందని, ఇప్పటికీ దరఖాస్తులను డిస్పోస్ చేయకపోవడానికి గల కారణాలను తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ 2020 దరఖాస్తులకు సంబంధించి అర్హులకు మాత్రమే ఆమోదించాలని, దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో అవసరమైన వనరులను ప్రభుత్వం అందిస్తుందని, దీనిని అధికారులు వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. జిహెచ్ఎంసి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దసరా కంటే ముందు లబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఇంఛార్జి మంత్రి చైర్మన్, కలెక్టర్ కన్వీనర్ గా కమిటీ ఏర్పాటు చేసుకొని లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి సన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లను బియ్యం గా మార్చి జనవరి మాసం నుంచి సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్నామని, కావున నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, కుటుంబంలో ఉన్న మహిళ పేరు మీద ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఒక వ్యక్తి ఒకే కుటుంబంలో ఉండే విధంగా ఫ్యామిలీ కార్డుల రూపకల్పన ఉండాలని, రెండు కార్డులలో ఒకరి పేరు రావద్దని అన్నారు.అక్టోబర్ 3 నుంచి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 ప్రాంతాలను పైలెట్ కింద ఎంపిక చేసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని, దీనికోసం అర్బన్ ప్రాంతాల్లో ఆర్.డి.ఓ, రూరల్ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయిని గుర్తించి వారి పర్యవేక్షణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 7 వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ పూర్తి కావాలని, దీనికి అనుగుణంగా గ్రామాలు, పట్టణ వార్డు లోని కుటుంబాల సంఖ్య ఆధారంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలనే సీఎస్ కలెక్టర్ కు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలు డివిజన్ నుంచి ప్రతి కుటుంబాన్ని మిస్ కాకుండా వివరాలు సేకరించి వివరాల నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి రావాలని, ఆదాయ పరిమితి తో సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూపకల్పనకు ప్రతిపాదనలు సమగ్ర సమాచారంతో అందించాలని సీఎస్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో ఏజెన్సీ ఎరియాలను కలుపవద్దని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అర్హులైన లేఔట్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ సమయంలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఉంటే క్రమబద్ధీకరణ చేయవద్దని, దీనికి సంబంధించి నీటి పారుదల శాఖ అధికారుల మద్దతు తీసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎన్.డి.ఆర్.ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం మరమ్మత్తుకు గురైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు మొదలగు భవనాల వివరాలు పకడ్బందీగా అందజేయాలని, ఆ వివరాల ప్రకారం బడ్జెట్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకునేందుకు విడుదల చేసిన నిధులను పరిహారం అందించేందుకు , అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టేందుకు, ప్రజా సంచార ప్రదేశాల్లో చెత్త తొలగింపుకు, త్రాగునీటి పైప్లైన్ పనుల పునరుద్ధరణ పనులకు వినియోగించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. సన్న వడ్ల కొనుగోలుకు క్వింటాల్ కు 500 రూపాయలు అధికంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న ధాన్యం, దోడ్డు ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అక్టోబర్ 15 నాటికి పూర్తి స్థాయిలో కోనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన మౌలిక వసతుల కల్పించాలని అన్నారు. సన్న వడ్ల గుర్తింపు ప్రభుత్వ మార్గదర్శకాలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, జిల్లా అధికారులు, సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ముందస్తు వేడుకలు

**మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో**
**ప్రజా గొంతుక/ కేసముద్రం/ అక్టోబర్/ 1**



మంగళవారం బతుకమ్మ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రోజు స్కూల్ యూనిఫామ్ తో పాఠశాలకు వచ్చే విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులను ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాలకు రావడం జరిగింది. బతుకమ్మలను మధ్య ఉంచి విద్యార్థులు వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అని గొంతు ఎత్తి ఒకరు పాడగా, మిగతావారు ఆ పాటను అనుసరించి పాడారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా భగవంతుడిని పువ్వులతో పూజిస్తారని కానీ పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ అన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ బతుకమ్మ వేడుకలలో రోజుకు ఒక పేరుతో బతుకమ్మలను పేరుస్తారన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామంలోని వీధుల గుండా కోలాటాలు వేస్తూ బతుకమ్మలతో ర్యాలీ తీయడం ఎంతగానో ఆకట్టుకున్నది. చివరగా రావణాసురుని ప్రతిమను ఏర్పాటు చేసి దహనం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణంతో విషాదంలో ఉన్న వారి కుటుంబాన్ని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిపురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డితో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**





జిల్లాలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్ట్ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి కుటుంబం వివరాలు సంపూర్ణంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఉన్న మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2 ప్రాంతాల్లో చొప్పున పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పెద్దపల్లి మున్సిపాలిటీలో ఒక వార్డు, సుల్తానాబాద్ మండలంలో ఒక గ్రామం, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రామగుండం కార్పొరేషన్ లో ఒక డివిజన్, పాలకుర్తి మండలం లో ఒక గ్రామం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మంథని మున్సిపాలిటీలో ఒక వార్డు, ముత్తారం మండలంలో ఒక గ్రామం ఎంపిక చేసుకుని ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు అమలు చేయాలని అన్నారు. అక్టోబర్ 3వ తేదీన ప్రారంభించి 5 రోజుల వ్యవధిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకున్న మున్సిపల్ వార్డులు, డివిజన్, గ్రామాలలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీకై ఇంటింటి సర్వే చేపట్టి 5 రోజులలో పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన సమాచారం స్నృటిని నిర్వహించాలని, అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి సమాచారం తో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు గ్రామాలలో నిర్వహణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, ఫ్యామిలీ డిజిటల్ కార్డులో నమోదు చేయాల్సిన వివరాలు మొదలగు అంశాలను బృందాల సభ్యులకు శిక్షణ అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని, ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి కుటుంబం వివరాలు సేకరించి అన్ని కుటుంబాలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

**ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి( అక్టోబర్ 1**



/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత కూడా ఒక బాగంగా చేసుకోవాలని సంస్థ చేస్తున్నప్పటికీ ఉద్యోగులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని కొత్తగూడెం ఏరియా ఎస్వోటూ జీఎం కోటి రెడ్డి అన్నారు. మంగళవారం రుద్రంపూర్ ఏరియాలోని కాలనీలలో పర్యటించి పారిశుద్యపనులను పరిశీలించారు. పారిశుద్య విషయంలో అలసత్వం వహించవద్దని సూచించారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని కాలువల్లో పేరుకుపోయిన షీల్టును ఎప్పటికప్పుడు తొలగించాలని పిచ్చి మొక్కలను నిర్మూలించాలని పలు సూచనలను, సలహాలను సివిల్ అధికారులకు సూచించారు. వీరి వెంట పర్సనల్మేనేజర్ శివకేషవరావు, ఎస్ఈ అచ్చుతరామయ్య, సూపర్వైజర్ కళ్యాణ్, ఎన్విరాల్మెంట్ మేనేజర్ తోట సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకాన్ని ఈ ప్రభుత్వ మైన ప్రారంభిస్తుందా..?

**మచ్చా వెంకటేశ్వర్లు**
**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**



మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ లోసీతానగరం, పెద్ద బండి రేవు శాఖ మహాసభలువాగే ఖాదర్ బాబు,సోయం సుశీలఅధ్యక్షతన ఘనంగా జరిగాయి. ప్రారంభ సూచికంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పతావిష్కరణ చేశారు.ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూప్రభుత్వాలు మారినప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకంఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది.గత ప్రభుత్వాలు మాట తప్పయి, ఈ ప్రభుత్వం అయినా మాట మీద నిలబడి ఆదివాసీలకు న్యాయం చేస్తుందా అని ఆయన ప్రశ్నించారు. ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే దుమ్ముగూడెం మండలంలోని 45 గ్రామాలలోని ఆదివాసి రైతాంగానికి 20వేల ఎకరాలకి లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంత ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టు గురించి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సోచనీయమని అన్నారు. ఈ ప్రాజెక్టుపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ,మర్మం చంద్రయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు వాగే ఖాదర్ బాబు,సోయం వీర్రాజు,సకినాల సతీష్,మట్ట లక్ష్మీ నర్సు, కనకారావు,కోరం మురళి, నాగుల పార్వతి, కొమరం రత్నం, హరిబాబు,నాగమణి,రాము,, సారయ్యతదితరులు పాల్గొన్నారు.

# శంకర సముద్రం రిజర్వాయర్ ముంపు బాధితులకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలి


**అందులో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం ఇవ్వాలని**
**జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి**
**వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**



శంకర సముద్రం రిజర్వాయర్ ముంపు బాధితులకు పునరావాస కేంద్రాల ఏర్పాటు అందులో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం ఇవ్వాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శంకర సముద్రం ముంపు బాధితులకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడానికి చేయవలసిన భూసేకరణ, పునరావాస కేంద్రాల్లో మౌలిక. వసతులు, రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, దేవాలయాలు, తాగునీరు పాటశాల తదితర ఏర్పాట్లకు అవసరమైన ప్రతిపాదనకు, చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హాలు నిర్మించేందుకు పంచాయతీరాజ్ ఇంజనీర్లకు స్థలం అప్పగిస్తే నిర్మాణ పనులు చేపడతారని సూచించారు. ఇంకా ఎంత మందికి ప్లాట్లు ఇవ్వాల్సి ఉంటుంది, ఎంత మంది కి ఆర్థిక పరిహారం ఇవ్వాల్సి ఉంది అనేది పూర్తి నివేదికను త్వరగా సిద్ధం చేయాలని సూచించారు.అదేవిధంగా గణప సముద్రం, బుద్ధారం, మామిడి మాడ కాలువల భూసేకరణ ను వేగవంతం చేయాలనిసూచించారు.అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఈ. ఈ మల్లయ్య, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# లోకాయుక్తలో ఫిర్యాదుకు సమస్య పరిష్కరించిన ఆర్డీవో

**ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట అక్టోబర్ 01**



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో మైలారం పోయే దారిలో అతి పురాతనమైన కనక దుర్గమ్మ దేవాలయం ఉందిఅయితే ఆలయ నిర్మాణ సుమారు 600 సంవత్సరాల క్రితం నిర్మాణం చేసినట్టుగా నిత్యం పూజలు చేసేవారు గత కొన్ని సంవత్సరాల నుండి కనకదుర్గమ్మ గుడి దర్శనానికి దారి లేకుండా చేశారని మండలానికి చెందిన వంగర సాంబయ్య లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు విషయం తెలుసుకున్న పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ మైలారం పోయే దారిలో సర్వేనెంబర్ 4 మరియు 41 స్థలం పరిశీలించి గుడి దారికి మూడు గుంటల స్థలం నక్ష పంచుల పంచనామాతో లోకాయుక్తకు సమర్పించారు ఈ సందర్భంగా వంగర సాంబయ్య మాట్లాడుతూ కనకదుర్గమ్మ గుడికి రెవెన్యూ అధికారులకు అధికారికంగా తెలియజేసినందుకు లోకాయుక్త రెవెన్యూ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరుతూ

## అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:**





మాజీ మంత్రివర్యులు కొప్పులఈశ్వర్. పెద్దపెల్లి జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మంథని మాజీ ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్ పుట్ట మధు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పెద్దపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష కలిసి మంగళవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని పెద్దపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ మరియు రైతు భరోసాను వెంటనే ఇవ్వాలని కోరుతూ పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది తెలంగాణ ప్రభుత్వంలో నేడు ఎన్నికల సహాయంతో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ రుణమాఫీ చేస్తామని అందరికీ మాట ఇచ్చి అధికారంలోకి వచ్చారు ఇచ్చిన మాటని నిలబెట్టుకోవకని ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల అందరం డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ జడ్పీటీసీ లు ఎంపీటీసీ లు బి ఆర్ ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తదితరాలు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 01 :షేక్ షాకీర్: హాలియా**



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలోని స్థానిక కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు, పాల్గొన్నారు

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయాలి:: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్.ఆర్.ఎస్, యూ.డి.ఏ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రి.




ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 1: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్ధ వంతంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ లు మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి పాల్గోన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలుపై తదితర అంశాలను ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు రాజస్థాన్, మహారాష్ట్ర వంటి 5 రాష్ట్రాల్లో పర్యటించి, ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన, వీటి వల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2 గ్రామ పంచాయతీలు లేదా 1 గ్రామ పంచాయతీ, 1 డివిజన్ తీసుకుని పైలెట్ విధానం ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని అన్నారు. అక్టోబర్ 3న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, అక్టోబర్ 8న సాయంత్రం నాటికి పైలెట్ మోడ్ లో వచ్చిన సమస్యలను నివేదిక అందించాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ అమలులో వచ్చే లోపాలను సవరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఈ కార్డు కీలకం అవుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారుల ను నియమించామని, డిజిటల్ కార్డులో వివరాల నమోదుకు సంబంధించి ఐటీ పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు నిపుణులు కేటాయిస్తామని అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్ లో నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో జారీలో ఎదురయ్యే ఇబ్బందులను పైలెట్ ప్రాజెక్టుల ద్వారా తెలుసుకొని వాటిని సవరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస 2020 సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని, ప్రభుత్వం పాలసీ పరమైన నిర్ణయం తీసుకుని 3 నెలలు గడిచిందని, ఇప్పటికీ దరఖాస్తులను డిస్పోస్ చేయకపోవడానికి గల కారణాలను తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస దరఖాస్తులకు సంబంధించి అర్హులను మాత్రమే ఆమోదించాలని అన్నారు. జిహెచ్ఎంసి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దసరా కంటే ముందు లబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఇంఛార్జి మంత్రి చైర్మన్, కలెక్టర్ కన్వీనర్ గా కమిటీ ఏర్పాటు చేసుకొని లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లను బియ్యంగా మార్చి జనవరి మాసం నుంచి సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తామని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, కుటుంబంలో ఉన్న మహిళ పేరు మీద ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఒక వ్యక్తి ఒకే కుటుంబంలో ఉండే విధంగా ఫ్యామిలీ కార్డుల రూపకల్పన ఉండాలని, రెండు కార్డులలో ఒకరి పేరు రావద్దని అన్నారు.అక్టోబర్ 3 నుంచి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 ప్రాంతాలను పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని, దీనికోసం అర్బన్ ప్రాంతాల్లో ఆర్.డి.ఓ, రూరల్ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయిని గుర్తించి వారి పర్యవేక్షణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివరాలు సేకరణ పూర్తి కావాలని, దీనికి అనుగుణంగా గ్రామాలు, పట్టణ వార్డు లోని కుటుంబాల సంఖ్య ఆధారంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలనీ సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన గ్రామాలు డివిజన్ నుంచి ప్రతి కుటుంబం వివరాలు సేకరించి, వివరాల నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి రావాలని, ఆదాయ పరిమితి తో సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూపకల్పనకు ప్రతిపాదనలు సమగ్ర సమాచారంతో అందించాలని సీఎస్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో ఏజెన్సీ ఏరియాలను కలుప వద్దని అన్నారు. ఎల్.ఆర్.ఎస పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అర్హులైన లేఔట్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ సమయంలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఉంటే క్రమబద్ధీకరణ చేయవద్దని, దీనికి సంబంధించి నీటి పారుదల శాఖ అధికారుల మద్దతు తీసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎస్.డి.ఆర్.ఎఫ్ మార్గ దర్శకాల ప్రకారం మరమ్మత్తు కు గురైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు మొదలగు భవనాల వివరాలు పకడ్బందీగా అందజేయాలని, ఆ వివరాల ప్రకారం బడ్జెట్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకునేందు కు విడుదల చేసిన నిధులను పరిహారం అందించేందుకు, అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టేందుకు, ప్రజా సంచార ప్రదేశాల్లో చెత్త తొలగింపుకు, త్రాగునీటి పైప్లైన్ పనుల పునరుద్ధరణ పనులకు వినియోగించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. సన్న వడ్ల కొనుగోలుకు క్వింటాల్ కు 500 రూపాయలు అధికంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అక్టోబర్ 15 నాటికి పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. సన్న వడ్ల గుర్తింపు ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కోసం జిల్లాలో ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని, అసెంబ్లీ నియోజకవర్గంలో కేటాయించిన బృందాలకు అవసరమైన అవగాహనను వెంటనే అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఇళ్ల లక్ష్యాలను కేటాయించి ఉదయం, సాయంత్రం వారి పనితీరు పర్యవేక్షించాలని, ఇంటింటికి తిరిగి ఆఫ్ లైన్ లో పూర్తి వివరాలు సేకరించి సర్వే చేపట్టాలని, దీనికి తగిన విధంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడే స్థలాన్ని సందర్శించిన అధికారులు



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 01

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం బుధవారం బతుకమ్మ ఆడే స్థలాన్ని పరకాల రూరల్ సీఐ రంజిత్ కుమార్ మరియు ఎమ్మార్వో సత్యనారాయణ సందర్శించి పరిశీలించారు . ఈ సందర్భంగా వారితో ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి, వలి హైదర్ , కట్టయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆటలతో శారీరక, మానసిక దృఢత్వం..

దుమ్ముగూడెం టాలెంట్ క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం,సీఐ అశోక్..

ప్రజా గొంతుక ప్రతినిధి /దుమ్ముగూడెం:



ఆటలతోనే ఆరోగ్యం సాధ్యమని క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం ఉంటారని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ములకపాడు హాస్పిటల్ క్రీడా మైదానంలో దుమ్ముగూడెం టాలెంట్ క్రికెట్ లీగ్ ఆయన దుమ్ముగూడెం సిఐ అశోక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువ దశ నుంచే క్రీడలు ఆడితే శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారన్నారు. క్రికెట్ పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించడం. ఇంతటి మంచి క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందించి వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎటువంటి ఘర్షణలు లేకుండా నిర్వహించాలని సూచించారు. దుమ్ముగూడెం సిఐ అశోక్ మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలని చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి లక్ష్యాలను నెరవేర్చుకోవాలని తెలిపారు.క్రీడలు కెరీర్ డెవలప్మెంట్కు కూడా ఉపయోగపడుతాయని, క్రీడాకారులు ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ,సీఐ బ్యాటు బంతితో మైదానంలో కొద్దిసేపు క్రికెట్ ను ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సీతమ్మ ఎస్సై గణేష్ మండల అధ్యక్షుడు వినిల్ అబ్బులు కాంగ్రెస్ నాయకులు శివాజీ దర్శి సాంబశివరావు పిలక వెంకటరమణారెడ్డి కుంజ శ్రీనివాస్ రావు ఉబ్బ వేణు కోడి చంటి బాలాజీ స్వామి తునికి కామేష్ నిర్వాహ కమిటీ సభ్యులు రేసు శ్రీను తెల్లం హరికృష్ణ రఘు రాము సుమన్ హేమంత్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఉద్యోగం సాధించినగిరిజన బిడ్డ

ఎస్జిటి ఉద్యోగానికి ఎంపికైన అన్నా రెడ్డి పల్లి తాండయువకుడు

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ అక్టోబర్ 1



మహమ్మదాబాద్ తన కొడుకు మంచి చదువు చదువుకొని ఉద్యోగం తెచ్చుకోవాలని మహారాష్ట్రలో వలస వెళ్లి కూలీ పని చేసి కష్టపడి తన కొడుకుని చదివించింది తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు తన తల్లి వలస వెళ్లి కష్టపడి పనిచేస్తూ చదివిస్తుందని పట్టుదలతో చదివికన్న తల్లి కలలను నిజం చేసి టీచర్ ఉద్యోగం సాధించాడు వివరాల్లోకెళితే మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం అన్నారెడ్డిపల్లి తండాకి చెందిన దశరథ్ ఎస్జిటి టీచర్ ఉద్యోగం సాధించాడు సోమవారం వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో 106 ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడు పదవతరగతివరకు మహమ్మదాబాద్ ప్రభుత్వ ఉన్నపాఠశాల, ప్రభుత్వ డీఈడీ కళాశాల మహబూబ్నగర్ లో చదువుకున్నాడు తండాకి చెందిన దశరథ్ టీచర్ ఉద్యోగానికి ఎంపిక అవడం పట్ల తండావాసులు దశరత్ ను అభినందించారు

## విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ అవగాహన కార్యక్రమం


ప్రజా గొంతుక ప్రతినిధి, దేవరకొండ




ఇబ్రహీంపట్నంలో బాలుర బాలికల పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సహకారంతో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ మెటీరియల్ రాజు అసిస్టెంట్ కమిషనర్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవడానికి ప్రయత్నించాలని ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని ఎన్ఎంఎంఎస్ ఎగ్జామ్లో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ యూత్ ఫర్ సేవ్ ఆర్గనైజేషన్ వారు మంగళవారం దేవరకొండ కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం,మహేశ్వరం, జడ్చర్ల, మహబూబ్నగర్ ప్రాంతాలలో 40 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్టు కార్యక్రమం 4 సంవత్సరాలుగా నడుస్తుందని 170 మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ పరీక్షలో ఎంతోమంది ఉత్తీర్ణత సాధిస్తున్నారని అన్నారు, వారికి ప్రభుత్వం ద్వారా స్కాలర్షిప్ అందుతుందని యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ వారు పాఠశాలకు రావడం మాకు చాలా సంతోషంగా అని అన్నారు.యూత్ ఫర్ సేవా వాలంటీర్శ్రీశైలం కడారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎమ్ హెచ్ ఆర్ డి స్కీం ద్వారా దేశవ్యాప్తంగా 1,00,000 స్కాలర్షిప్ అందిస్తున్నారని ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ బాలుర బాలికల ఉన్నత పాఠశాల మోడల్ స్కూల్లో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష రాయడం ఉంటుందని అన్నారు.పరీక్షలో మెరిట్ పొందిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నెలకు 1000 చొప్పున 4 సంవత్సరాల వరకు స్కాలర్షిప్ ఇస్తుందని 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థులకు మాత్రమే స్కాలర్షిప్ వర్తిస్తుందని అన్నారు ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్షిప్ పొందేవారు ప్రతి సంవత్సరము రెన్యువల్ చెయ్యాలని ఎన్ ఎం ఎం ఎస్ ఎగ్జామ్ కి అప్లై చేసుకోవడానికి కుల ధ్రువీకరణ పత్రం ఆదయ ధ్రువీకరణ పత్రము ఉండాలని అలాగే ఏడవ తరగతిలో 55% మార్కులు ఉండాలని అన్నారు స్కూల్ డైస్కోడ్ ద్వారా అప్లికేషన్ చేసుకోవాలని రెండు విభాగాలుగా పరీక్ష ఉంటుందని ఆప్టిట్యూడ్ 90 మార్కులకు, మ్యాథమెటిక్స్ సైన్స్ సోషల్ సబ్జెక్ట్ 90 మార్కులు మొత్తం 180 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష మూడు గంటల సమయం ఉంటుంది. ప్రతి ఒక్క క్యూస్షన్ కి ఒక నిమిషం మాత్రమే సమయం ఉంటుందని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య ఉపాధ్యాయులు యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ దేవరకొండ వాలంటీర్స్ టీం శ్రీశైలం కడారి, డాక్టర్ శ్రీనివాస్ బద్దుల జంగయ్య పాల్గొన్నారు.

## పరిశుభ్రత మనందరి బాధ్యత

/మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విద్యార్థులతో కలిసి శ్రమదానములో పాల్గొని మానవహారం నిర్వహించివిద్యార్థినీ విద్యార్థులతో పరిశుభ్రత మనందరి బాధ్యత అని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితో త్వరలో చౌటుప్పల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించి నూతన భవనాన్ని ఏర్పాటు చేసి అన్ని అంగులతో తీర్చిదిద్దడం జరిగినది.అదేవిధంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, లెక్చరర్స్ పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

బుధవారం 02 అక్టోబర్ 2024

# జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 70 మంది నిరుపేదలకు కంటి ఆపరేషన్లు

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.




ములుగు అక్టోబర్ 1: జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఇప్పుడు పేదలకు వరంగామారింది జంపన్న ట్రస్ట్ ప్రారంభించిన అతికొద్ది కాలంలోనే ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుంది. నిరుపేదలకు తన వంతు సహకారం అందించాలన్నదే లక్ష్యంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భూక్య జంపన్న కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు ఒక పెద్ద కొడుకుల ఆలోచన చేసి హైదరాబాద్ శంకర కంటి హాస్పిటల్ సిబ్బందితో ములుగు జిల్లాలోని తన ఆఫీసులో కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు కొరకు మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి, 300 మందికి ఆదివారం అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. మొదటి విడతలో భాగంగా సోమవారం 70 మందికి హైదరాబాదులోని శంకరా కంటి హాస్పిటల్ లో ఆపరేషన్ నిర్వహించారు. భూక్య జంపన్న హైదరాబాద్ శంకర కంటి హాస్పిటల్ చేరుకొని దగ్గరుండి కంటి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధుల యోగ క్షేమాలు చూసుకుంటూ, కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని దగ్గరుండి మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాదు నుండి ములుగు చేరుకున్నారు. కంటికి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధులు,మహిళలుమాట్లాడుతూ జంపన్న అందించిన సహకారం మేము జీవితంలో ఎప్పుడు కూడా మర్చిపోలేము అని అన్నారు.ఆపరేషన్ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా మంచి వసతి భోజనం కల్పించి, ఒక కన్న కొడుకుల చూసుకున్న జంపన్న ఇంకా మాలాంటి పేదలకు సహాయం చేస్తూ ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నామని అన్నారు.

# హత్య కేసు కల కలం నిందితుల పట్టివేత

### ప్రజా గొంతుక ప్రతినిధి డిండి




డిండి మండలం చెరుకుపల్లి గ్రామ శివారులో శనివారం జరిగినటువంటి హత్య కలకలం రేపింది 48 గంటల్లోనే నిందితులను గుర్తించిన పోలీసులు, మంగళవారం విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి గిరిబాబు తెలిపిన వివరాలు సీఐ సురేష్, ఎస్సై రాజు, చందంపేట, నేరేడుగొమ్ము ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సహాయంతో 48 గంటలలో నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులని పట్టుకొని విచారించగా మృతుని భార్య రమాదేవి, సడ్డకుడు కొంకి పెద్దయ్య, పెద్దయ్య భార్య నిర్మల, పెద్దయ్య కుమారులు మధు, అరవిందు అయిదుగురు కలిసి జగదీష్ ను బండరాయితో చంపడం జరిగిందని తెలిపారు. హైదరాబాదులో జగదీష్ సడ్డకుని కూతురు మైనర్ గత ఆరు నెలల క్రితం ఆమెకు మాయ మాటలు చెప్పి లోబర్చుకోవడం జరిగిందని.ఇట్టి విషయంలో జగదీష్ కిడ్నాప్ కేసు, జైలు కూడా అనుభవించాడని బయటకు వచ్చి బాలికను మళ్లీ వేధింపులకు గురిచేయడం మొదలు పెట్టాడని అతని ప్రవర్తనతో విసిగిపోయిన కుటుంబ సభ్యులు పలుమార్లు హెచ్చరించిన మార్పు రాకపోవడంతో కోపం పెంచుకున్న కుటుంబ సభ్యులు ఎలాగైనా జగదీష్ ను అంతమొందించాలని ప్లాన్ ప్రకారం శనివారం ఉదయం అల్వాల్ లో నివసిస్తున్న జగదీష్ ఇంటికి కారులో వెళ్లారు ఇంటి యజమాని సహాయంతో జగదీష్ ను నిద్రలో నుండి లేపారు జగదీష్ ని కారులో బలవంతంగా ఎక్కించుకొని వెంట తెచ్చుకున్న తాళ్ల సాయంతో కాళ్లు చేతులు కట్టి, నోటికి అడ్డంగా చున్ని చుట్టి చెరుకుపల్లి గ్రామ శివారులో చెట్ల పొదల్లో జగదీష్ తలపై బండరాయితో గట్టిగా వేయడంతో అక్కడికక్కడే చనిపోవడం జరిగింది మృతుని ఫోన్లను నిందితులు దాచి పెట్టారు. నిందితులను పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు అనంతరం హత్య కేసులో 5 గురు నిందితులను పట్టుకోవడంలో సీఐ సురేష్, ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది హుస్సేన్, తిరుపతయ్య, సైదమ్మ, గణేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. వీరికి త్వరలో రివార్డ్ కూడా అందజేస్తామని తెలిపారు.

# బిషప్ తుమ్మ బాల హైస్కూల్లో బతుకమ్మ ఉత్సవాలు

### ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండలం, చిన్నరాంచర్ల, మొండికుంట స్టేజ్ వద్ద గల బిషప్ తుమ్మ బాల హైస్కూల్లో మాక్ ఎలక్షన్స్ (మోడల్ ఎలక్షన్స్) నిర్వహించడం జరిగినది. ఎన్నికల నోటిఫికేషన్, ఎలెక్షన్ కోడ్,అభ్యర్థుల ప్రచార విధానం,ఎన్నికల నిర్వహన ఓటింగ్ విధానం ఓట్ల లెక్కింపు మరియు అభ్యర్థుల ఫలితాలు మొదలైన అంశాలు నిర్వహించడం జరిగినది. అనంతరం పాఠశాల హెచ్.ఎం వై.బాల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించాలో విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగినది.రంగురంగుల పువ్వులతో అలంకరించిన గౌరమ్మ తల్లిని పూజించి బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గ్రామ శాఖ అధ్యక్షుడి కుటుంబానికి పరామర్శ..

### ప్రజా గొంతుక/జనగామ



జనగామ జిల్లా, నర్మెట్ట మండలం కన్నబోయిన గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నబోయిన బాల నరసయ్య అనారోగ్యంతో మరణించగా. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధిత గృహానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి, కుటుంబ దీనస్థితిని చూసి చలించిపోయిన కిరణ్ కుమార్ 5,000 రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో నర్మెట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ జయరాం నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు పరుశురాం యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజ్ కుమార్ నాయక్,వెల్దండ మాజీ ఎంపీటీసీ భూపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుస్సా అంజయ్య, మచ్చు పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# యూనియన్ సభ్యత్వం తీసుకొని ప్రతి నెలసమావేశంలో పాల్గొన్న వారికే యూనియన్ సహాయ సహకారాలు

### భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ సైదా




ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ అక్టోబర్ 01

హుజూర్ నగర్ నియోజకవర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతి నెల ఒకటో తారీకున నిర్వహించే సమావేశాలలో భాగంగా టౌన్ హాల్ లో మంగళవారం కమిటీ సమావేశం అధ్యక్షుడు షేక్ సైదా అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులందరూ ప్రతినెలఒకటో తారీకు తప్పనిసరిగా హాజరుకావాలని మినిట్స్ బుక్ లో సంతకం తప్పనిసరిగా చేయాలని అలాగే ప్రతినెలసమావేశానికి హాజరుకానివారిని సంఘం నుండి తొలగించి వారి స్థానంలో వేరే ఇంకొకరిని పెట్టాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు ఎవరైతే సంఘంలోని సభ్యత్వం తీసుకున్న వారికి మాత్రమే యూనియన్ నుండి సహాయసహకారాలు అందుతాయని ఎవరైనా వారి సొంత లాభాల కోసం అవసరనిమిత్తం యూనియన్ దగ్గరికి వస్తున్నారని నేటి నుండి సంఘంలో సభ్యత్వం తీసుకుని మీనిట్ బుక్ లో సంతకం ఉన్నవారికి మాత్రమే తమ యూనియన్ నుండి ఏదైనా చేయగలుగుతామన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బంకా శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి దాసరి వినాయకరావు కోశాధికారి ఏలియా గౌరవ ఉపాధ్యక్షులు మన్యం సైదులు గౌరవ సలహాదారులు రాధ రెడ్డి ఉపాధ్యక్షులు జానీ మేస్త్రి సహాయ కార్యదర్శి నరసింహారావు మేళ్లచెరువు సెంట్రింగ్ నాగుల్ మేస్త్రి నాగులు మీరా నాగుల్ వంశీ నగేష్ తదితరులు

# ఉచితంగా వ్యక్తిత్వ, వికాస ఆత్మవిశ్వాస శిక్షణ తరగతులు

### ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 01

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో విద్యార్థులకు ,ఉపాధ్యాయుకు తల్లిదండ్రులకు (స్టెప్) ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వరంగల్ విభాగం స్టెప్ సమన్వయకర్త కందగట్ల గోపాల్ తెలిపారు మానసిక ప్రవర్తన లోపాలను సరిచేసి ఆత్మవిశ్వాసం నింపి తద్వారా విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ మార్గదర్శకులుగా కావాలని ప్రతి ఒక్కరూ శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని దీనికోసం గుంటూరు జిల్లాలోని తుళ్లూరు మండలంలో గల నెక్కల్లు గ్రామంలో ఉన్న ధ్యాన మందిరంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామని ఇందులో పాల్గొనేవారు 939221331 నంబర్ కు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోగలరని తెలియజేశారు మరియు పాల్గొనాలనుకునే వారికి మూడు రోజులపాటు ఉచిత వసతి భోజనం మెటీరియల్ మరియు సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు

# అత్యాచారయత్నం కేసులో రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష...

### ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 02-02-2020 రోజున గోదావరిఖని తిరుమల్ నగర్ కు చెందిన బాధిత మహిళ తన భర్త మరియు చిన్న కొడుకు ఇంట్లో లేని సమయంలో తనకు వరుసకు మరుది అయిన బొద్దుల కిరణ్ (26) పద్మశాలి, కొత్తవాడ, వరంగల్ అను వ్యక్తి తనపై అత్యాచార యత్నం చేశాడని అతని నుండి తప్పించుకునే ప్రయత్నంలో బ్రొటనవేలు కొరికినాడు మరియు ఎడమ చెవి కి రక్త గాయమైనది అని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దరఖాస్తు మేరకు అప్పటి ఇన్స్పెక్టర్ ఎ. మహేందర్ సెక్షన్ 376 ,ఆర్/%ష 511 ఖాజ% ల ప్రకారం కేసు నమోదు చేయగా ఇన్స్పెక్టర్ పర్స రమేష్ దర్యాప్తు చేసి దర్యాప్తు నివేదిక కోర్టులో దాఖలు చేయడం జరిగింది. కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ కొత్త కొండా శంకర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. జ్యోతి రెడ్డి అడ్డల్ జిల్లా - సెషన్స్ కోర్టు గోదావరిఖని సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు గోదావరిఖని న్యాయమూర్తి టి. శ్రీనివాస్ నిందితునికి 2.1/2 సంవత్సరాల జైలు శిక్ష, మరియు రూ, 1000/- వేల జరిమానా విధించడం జరిగింది.నిందితునికి శిక్ష విధించడంలో కృషిచేసిన గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కోర్టు డ్యూటీ ఆఫీసర్ శంకర్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఏం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి , పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్ గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

### ప్రజా గొంతుక ప్రతినిధి/:



జనగామ జిల్లా నర్మెట్ట మండల కేంద్రం హనుమంతపూర్ కాంప్లెక్స్ పరిధిలో ఎంపీపీ ఎస్ రాళ్ళ బాయి తండా లో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని,పూలను కొలుస్తూ మహిళలు జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని అభివర్ణించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు,ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు.కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఉప్పలయ్య ఉపాధ్యాయులు వీరన్న విద్యార్థినులు పాల్గొన్నారు.